తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

మంగళవారం 02 జులై 2024

పేజీలు : 08

Follow :




# అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందాలి

## అధికారులతో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమీక్షా సమావేశం



**రఘునాధపాలెం, జూలై1(జనంసాక్షి) :** వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం రఘునాధపాలెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల అధికారులతో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. సమీక్షలో మంత్రి రెవిన్యూ, విద్యుత్, వ్యవసాయం, విద్య, పంచాయతీ రాజ్, వైద్యం, ఇర్రిగేషన్, ఆర్ అండ్ బి, స్త్రీ-శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ, పశు సంవర్ధక, ఎక్సైజ్, తదితర శాఖలపై సమీక్ష నిర్వహించారు. ధరణిలో 250 పెండింగ్ ఫైళ్లు ఉన్నట్లు, వారంలోగా అన్ని ఫైళ్లను పరిష్కరించాలన్నారు. పోడు భూముల సమస్యలు రెవిన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలన్నారు. మండలంలో ఎన్ని ఇండ్ల పట్టాలు ఇచ్చినది, ఎంతమంది ఇండ్లు కట్టుకున్నది, ఎంతమంది ఇతరులకు అమ్మినది పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలన్నారు. చెరువు శిఖం భూములు ఆక్రమణలకు గురికాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ కు సంబంధించి స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ అప్ గ్రేడ్ చర్యలు చేపట్టి, విద్యుత్ సరఫరా నాణ్యతతో చేయాలన్నారు. మండలంలో అవసరమైన బిటి రోడ్లు, ప్రస్తుత మున్న బిటి రోడ్ల రేనివల్ పనులు పూర్తి చేయాలన్నారు. ఎన్ని డొంక రోడ్లు అడుగుతున్నారు, నిర్మాణానికి ఎంత ఖర్చు వివరాలు సమర్పించాలన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మొక్కలు నాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, విస్తరణ తొలగించాల్సి రావడం, విద్యుత్ తీగల క్రింద నాటడం, తొలగించాల్సిన పరిస్థితిని నివారించాలన్నారు. మండలంలో విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా వున్నట్లు, లాభదాయక వ్యవసాయం పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వెదజల్లే పద్ధతిని రైతులు పాటించేలా చూడాలన్నారు. పామాయిల్ పెంపకాన్ని ప్రోత్సహించాలని,

మిగతా 2లో..

# మధిరలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా..

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క..



**మధిర ఆర్.సి జులై 01 (జనంసాక్షి):** మధిరలో గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తానని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిరకు త్వరలో ఐటి హబ్ తీసుకువస్తున్నామనీ, ఐటీ హబ్ ఏర్పాటుకు కావలసిన భూమిని గుర్తించడం జరిగిందన్నారు. మధిర మండలం ఎండ్లపల్లిగుట్ట వద్ద ఎంఎస్ఎమ్ఈ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు త్వరలో శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు.మధిరలోని యువ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించడానికి ఎం ఎస్ ఎం ఈ ఇండస్ట్రియల్ పార్క్ తీసుకువచ్చామన్నారు. ఎన్ఎస్ఎంఈ పరిశ్రమలు పెట్టుకునే యువతకు ప్రభుత్వం నుంచి రాయితీలు, ప్రోత్సాహకాలు అందిస్తాం అన్నారు. ట్రెడిషనల్ వ్యాపారాన్ని పారిశ్రామికరణ చేసి ఉత్పత్తి వినియోగం పెంచడానికి చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక స్వావలంబన కొరకు ఇందిరా డైరీ ఏర్పాటు కసరత్తు నడుస్తున్నదన్నారు. పాల ఉత్పత్తి, ప్యాకింగ్ మార్కెటింగ్ ఇందిరా డైరీ నిర్వహించ బొత్తున్నట్లు తెలిపారు. మధిర పట్టణ అభివృద్ధిలో ప్రజల కోరికపై

మిగతా 2లో..

# అమల్లోకి నూతన నేర న్యాయ చట్టాలు

## మరింత వేగవంతంగా కేసుల దర్యాప్తు

## జిల్లా యస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండటౌన్, జులై 01 (జనంసాక్షి):** దేశ వ్యాప్తంగా నుంచి భారత ప్రభుత్వ నూతన నేర న్యాయ చట్టాలు-2023 అమలులోకి వచ్చినట్లు జిల్లా ఎస్పి పేర్కొన్నారు. ఈ చట్టాల ద్వారా కేసుల దర్యాప్తులో వేగం, బాధితులకు సత్వర న్యాయం లభిస్తాయన్నారు. అమల్లోకి వచ్చిన కొత్త చట్టాలు మనదేశ అంతర్గత భద్రతలో నూతన శకాన్ని ప్రారంభించనున్నాయని పేర్కొన్నారు. ఈ నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్ధతులలో మార్పు వస్తుందని, ప్రజలకి మరింత సమర్థవంతంగా సత్వర సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత(బిఎన్ఎస్),(ఐపీసీ),భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(బి ఎన్ ఎస్ ఎస్),(సి ఆర్ పి సి),భారతీయ సాక్ష్యా అధినియం (బి ఎస్ ఏ), (ఐ ఈ ఏ)పైన ఇప్పటికే జిల్లాలోని ఉన్న పోలీసు అదికారులకు, సిబ్బందికి విడతలవారీగా శిక్షణ కార్యక్రమని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మూడు కొత్త క్రిమినల్ చట్టాలలో సమకాలీన కాలం మరియు వాడుకలో ఉన్న సాంకేతికతలకు అనుగుణంగా అనేక కొత్త నిబంధనలు చేర్చడం జరిగిందని, బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడం, నేరాల విచారణను సమర్ధవంతంగా నిర్వహించడానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా రూపొందించడం జరిగిందని, కొత్త చట్టాల ద్వారా మహిళలకు పూర్తి రక్షణ కల్పించడం జరిగిందని అన్నారు. కొత్త చట్టాల వర్తింపు మరియు నేరాలు మరియు దానికి సంబంధించిన కేసులతో వ్యవహరిస్తున్నప్పుడు వాటిని ఎలా గ్రహించాలనే దానిపై జిల్లా వ్యాప్తంగా విడతల వారీగా పోలీసు అధికారులందరికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.



# ప్రాణదాతలుగా నిలుస్తున్న డాక్టర్లు

ప్రజాభిమానమే ఆస్తిగా, పవిత్రమైన వైద్య వృత్తినే దైవంగా భావించే వైద్యులు ప్రాణదాతలు అని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ వీ టీ పేర్కొన్నారు. సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని డాక్టర్లను స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు శాలువలతో సన్మానించి, జ్ఞాపికను అందజేసి, వారి సేవలను కొనియాడారు.

# అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందాలి

## అధికారులతో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై

## మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమీక్షా సమావేశం

మొక్కలు వేసుకున్న వారికి సబ్సిడీ వెంటనే అందజేయాలని అన్నారు. కూరగాయలు పండించే విధంగా రైతులను ప్రోత్సహించాలన్నారు. కూరగాయల మార్కెటింగ్ కు ఏసీ వాహనాలు అందజేయాడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో రూ. 55 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణ లక్ష్యాన్ని ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలన్నారు. మండలంలో 51 పాఠశాలలు ఉన్నట్లు, 3101 మంది విద్యార్థులు ఉండగా, పాఠ్యపుస్తకాలు, ఒక జత యూనిఫామ్ అందజేసినట్లు తెలిపారు. మరో యూనిఫామ్ జత త్వరితగతిన అందజేయాలన్నారు. స్వంత అంగన్వాడీలకు భవనాల నిర్మాణం కొరకు స్థల కేటాయింపు చేయాలన్నారు. అన్ని అంగన్వాడీలకు మిషన్ భగీరథ నీరు, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని మంత్రి తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రహారీ గోడ నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. కిడ్నీ సమస్యలు ఎక్కువగా వస్తున్నట్లు, దీనిపై నఠనివేదిక సమర్పించాలన్నారు. 4 లేన్ల రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, మీడియన్లలో ప్లాంటేషన్ చేయాలని అన్నారు. అన్ని గ్రామాల్లోని ఓహెచ్ఎస్ఆర్ లకు మిషన్ భగీరథ నీటి సరఫరా అందేలా చూడాలని, క్లోరినేషన్ ప్రక్రియ క్రమం తప్పకుండా చేయాలని ఆయన తెలిపారు. స్కూల్ ఆఫ్ ఎక్సేలెన్సీ నిర్మాణంలో వేగం పెంచాలని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పశువులకు వ్యాధినిరోధక టీకాలు ఇవ్వాలని, పశువైద్యులు అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. గొర్రెల అభివృద్ధి పథకం క్రింద ఎన్ని యూనిట్లు ఇచ్చినది, ఆ యూనిట్లతో గొర్రెలు ఎంత పెరిగింది నివేదిక సమర్పించాలన్నారు. శాఖలు చేపట్టుతున్న పనులు, పనుల పురోగతి, ఎంతకాలంలో పనులు పూర్తయ్యేది సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో రఘునాధపాలెం ఎంపిపి భూక్యా గౌరీ, జెడ్పిటిసి మాలోతు ప్రియాంక, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, జిల్లా ఉద్యానవన అధికారి వెంకటరమణ, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, ఎఫ్ఆర్ఓ రాధిక, సిడిపిఓ కవిత, వైద్యాధికారి డా. బాలకృష్ణ, ఐటిడిఏ డిఇ రాజు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా..

వారి సహకారంతో రోడ్లు వెడల్పు కార్యక్రమం ఉంటుందన్నారు. మధిర లో సైన్స్ సెక్షన్ లతోపాటు మోడల్ స్కూల్ నిర్మాణం కూడా జరుగుతుందని తెలిపారు. రానున్న కాలంలో మధిరలో మహా అభివృద్ధి దశ చూస్తారని తెలిపారు.

# డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపిన జి ఐ ఓ

ఖమ్మంటౌన్,జులై1(జనంసాక్షి)
గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ క్యాంపస్ ఆర్గనైజర్ మేహాజుజా సిద్రా, మీడియా ఇంచార్జ్ హాలీమా సభ్యులు ఫరీనా అఫ్సహ,హాఫ్స సాదియా ఆధ్వర్యంలో డాక్టర్స్ డే పురస్కరించుకొని స్థానిక డాక్టర్లను కలిసి జ్ఞాపిక ను ఇచ్చి వారికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా సిద్రా వైద్యులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నిత్యం రకరకాల అనారోగ్యాలు, ఎక్సిడెంట్లతో ప్రాణాపాయ పరిస్థితుల్లో ఆస్పత్రులకు వచ్చే వేలాది రోగులకు ప్రాణాలు కాపాడటమే పరమావధిగా భావించి పగలు రాత్రి పని చేస్తూ ప్రజాసేవకు డాక్టర్లు తమ జీవితాలను



అంకితం చేస్తారని వారి సేవలను కొని ఆడారు. భారతరత్న గొప్ప వైద్యులు భారతరత్న పురస్కార గ్రహీత డాక్టర్ బి సి రాయ్ జ్ఞాపకార్థం జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటామని అన్నారు.

# ప్రశాంత ఖమ్మంలో ల్యాండ్ మాఫియా అలజడి

**హక్కు భుక్తాయుత స్థలం లో అక్రమణదారుల హల్ చల్**

**హైకోర్టు ,జిల్లా కోర్టుల తీర్పులు, ఆదేశాల బేఖాతర్**

**ఆగని భూకబ్జా దారుల చట్ట వ్యతిరేక దౌర్జన్యాలు**

**డాక్టర్ కె వి. కృష్ణారావు**

ఖమ్మం బ్యూరో,జులై1(జనంసాక్షి) :
హక్కు భుక్తాయుత స్థలంలో ఆక్రమణదారులు గత కొంతకాలంగా హల్చల్ చేయడం , ఉన్నత న్యాయస్థానం తో పాటు జిల్లా కోర్టుల తీర్పులు ఆదేశాలను బేఖాతర్ చేయడం , ఆ స్థలం పలు దావాలు వివాదాల మధ్య తుది తీర్పు పెండింగ్ లో ఉండగా ఆగని భూ కబ్జాదారుల చట్ట వ్యతిరేక దౌర్జన్యాలు , మహిళలపై దాడులు గమనిస్తుంటే ప్రశాంతమైన వాతావరణం గల ఖమ్మం నగరంలో మాఫియా అలజడి పెరుగుతుందనే స్పష్టమైన సంకేతాలు



కనిపిస్తున్నాయని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి. కృష్ణారావు ఆందోళన వ్యక్తం చేశారు. వెలుగుమట్ల సర్వే నెంబరు 494 , ప్రస్తుత రోటరీ నగర్ అంతర్భాగ శ్రీనగర్ కాలనీ రోడ్డు నెంబర్ 15 లో మూడు ఎకరాల స్థలం హక్కు భుక్తాయుక్తంగా యాజమాన్యం అనుభవంలో ఉండగా గత 13 సంవత్సరాల క్రితం కొందరు భూ కబ్జాదారుల దృష్టి దీనిపై పడిందని ఆరోపించారు. దీని వెనుక గల వాసిరెడ్డి శ్రీనివాస్ మరికొందరు కోర్టు పరిధిలో స్థలం గురించి వివాదాలు నడుస్తుండగా మరోవైపు తుది తీర్పు పెండింగ్ లో ఉండగా ఎవరు కూడా సదరు స్థలంలో ప్రవేశించ కూడ దనే విషయము తెలిసినా అక్రమంగా ఆ స్థలంలో చొరబడి బలవంతంగా దానిని తమ స్వాధీనంలోకి తెచ్చుకోవడానికి ప్రయత్నించడం, అడ్డుపడిన మహిళలపై దౌర్జన్యంగా దాడులు చేయడం గతంలో ఎన్నడూ ఖమ్మంలో కనివిని ఎరుగ లేదన్నారు. స్థలం తమదే అంటున్న అ భూ కబ్జాదారులు సరైన పత్రాలను చూపించి , సక్రమంగా తమ స్థలాన్ని స్వాధీనం చేసుకునే హక్కు ఉందన్నారు. దొంగ పట్టాల తో స్థలం తమదని వస్తే మాత్రం కోర్టులో పరాభావం తప్పదన్నారు. ఇప్పటికైనా భూ కబ్జాదారులు తమ హింస ప్రవృత్తిని మానుకొని చట్టాన్ని గౌరవించి నడుచుకోవాలని హితవు పలికారు. అదేవిధంగా జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో ఇటువంటి దాడులు, భూ కబ్జాలు జరుగుతున్నప్పటికీ జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు దీనిపై దృష్టి సారించి కఠిన చర్యలు ఎందుకు చేపట్టడం లేదనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని డాక్టర్ కె.వి.కృష్ణారావు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు బద్రు నాయక్ , వీర నారి మణుల ఆశయ సాధన సమితి గౌరవ అధ్యక్షురాలు షేక్ నజీమా , జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , వివిధ సంఘాల నాయకులు పుల్లూరు నాగయ్య , బాసాటి హనుమంతరావు, శ్రీనివాస నాయక్, రాంబాబు నాయక్ , రవీందర్ నాయక్ , స్పందన బాధిత మహిళలు చేపూరి సంధ్యారాణి , నైనిషా పాల్గొన్నారు.

# ఆర్టీసీ వైద్యాధికారి గిరీష్ కు ఎస్ డబ్ల్యూఎఫ్ సత్కారం



**ఖమ్మం అర్బన్,జులై1 (జనంసాక్షి)**
జాతీయ వైద్యుల దినోత్సవం (డాక్టర్స్ డే) సందర్భంగా ఆర్టీసీ ఖమ్మం రీజనల్ వైద్యాధికారి డాక్టర్ ఎ.వి.గిరిసినహారావు (గిరీష్) ను ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) డిపో కమిటీ ఆధ్వర్యంలో శు భాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. సోమవారం మద్యాహ్నం ఖమ్మం నూతన బస్సు ప్రయాణ ప్రాంగణంలోని వైద్యశాలలో వైద్యాధికారి ఎ.వి.గిరి సింహారావు ను కలిసిన ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు ఆయన కు పుష్పగుచ్చం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్టీసీ ఖమ్మం రీజియన్ లో ఉద్యోగుల,ఉద్యోగుల కుటుంబాలకు వైద్యాధికారిగా ఆయన అందిస్తున్న సేవలను, ఉద్యోగుల ఆరోగ్యాల రక్షణ కోసం క్రమం తప్పకుండా ఆయన నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహనా శిభిరాలను గుర్తు చేస్తూ ఆయన సేవాతత్పరతను ప్రశంసించారు. శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగ నాయకులకు వైద్యాధికారి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గడ్డం లింగమూర్తి,ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు,ఖమ్మం డిపో కమిటీ అధ్యక్షులు పగిళ్లపల్లి నరసింహారావు, కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య, ఉపాధ్యక్షులు బుగ్గవీటి లింగమూర్తి,సహాయ కార్యదర్శి బుడిగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా ప్రభుత్వ వైద్యులకు సన్మానం

కల్లూరుజూలై 01(జనం సాక్షి)
నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా కల్లూరు పట్టణంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు డాక్టర్ నవ్య కాంత్, డాక్టర్ మౌనిక శృతిలను సోమవారం ఏఐటీయూసీఆధ్వర్యంలో ఆస్పత్రి లో పనిచేస్తున్న పలువురు సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించి స్వీట్లు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు జిల్లా అధ్యక్షులు గాదే లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తున్నారని



అన్నారు. అనుకోని సంఘటనలో ప్రమాదాల బారిన పడిన వారిని, వివిధ రకాల వ్యాధులతో అనారోగ్యాల పాలై ప్రాణాపాయ స్థితిలో వైద్యుల వద్దకు వెళ్లిన వారిని ఆప్యాయత ప్రేమానురాగాలతో వైద్య సేవలు అందిస్తూ మానవతా దృక్పథంతో ప్రాణాలు పోస్తున్న డాక్టర్లు సేవలు వెలకట్టలేనివని అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వివిధ రకాల వ్యాధులతో వచ్చే రోగులకు ఉత్తమ సేవలందిస్తూ అనతి కాలంలోనే ప్రజల మన్ననలను పొందిన డాక్టర్ నవ్య కాంత్ , డాక్టర్ మౌనిక,సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వైద్యులు నవ్య కాంత్, డాక్టర్ మౌనిక శృతి మాట్లాడుతూ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో కలిసి అంతా సమన్వయంగా వ్యవహరిస్తూ ఆసుపత్రికి వచ్చే రోగులకు పలు రకాల రక్త పరీక్షలు నిర్వహిస్తూ వ్యాధికి తగినట్లుగా ఉచితంగా మందులు అందజేస్తూ రోజువారి గా ప్రజలకు వైద్య సేవలు అందించడం సంతృప్తిని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేము రాంబాబు నాయకులు దామాల దయాకర్ రావు ఆసుపత్రి కార్మికులు వంశీ, ప్రమోద్, నాగమణి, రమాదేవి, ఆశ ,కార్యకర్తలు ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ

## కాంగ్రెస్ సర్కారైనా తమ సమస్యలు పరిష్కరించాలంటూ అధికారులకు వినతులు

కొండమల్లేపల్లి జులై 1 జనం సాక్షి :
కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమానికి భారీగా దరఖాస్తులు స్వీకరించారు ప్రజా సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించే ప్రజావాణి కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తోంది కొండమల్లేపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు అధికారులకు తమ సమస్యలను విన్నవించుకోవడానికి అర్జీదారులు సుమారు 60 దరఖాస్తులు ఇచ్చారని అందులో 17 ఫిర్యాదులు భూసంబంధిత రెవిన్యూ సమస్యలు, 43 సమస్యలు మండల ప్రజా పరిషత్ కు సంబంధించినవి ఎక్కువగా ఉన్నాయని ఎంపిడిఓ రాంరెడ్డి తెలిపారు ప్రజలు ఇందిరమ్మ ఇళ్ళు,,పింఛన్లు,ఉచిత కరెంట్, మహాలక్ష్మి పథకం, ఉచిత గ్యాస్, భూసమస్యలపై అధికంగా ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి హాజరైన ప్రజలు తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లారు అధికారులు వాటిని పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఎస్.ద్వారక్, ఎంపిడిఓ రాంరెడ్డి, తహసీల్దార్ అనురాధ, ఎంపిఓ సివిఎన్ రావు, ఆర్ఐ శ్యాంసుందర్ రెడ్డి, ఏపీఎం శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ ఉషారాణి, సీనియర్ అసిస్టెంట్ వినోద్ రెడ్డి, ముహమ్మద్ అమీర్, ఈఓ వీరబాబు, మండల పరిధిలోని అన్ని శాఖల ఏఈలు, అధికారులు, అన్ని గ్రామ పంచాయితీల సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

సూర్యాపేట (ప్రతినిధి)(జనంసాక్షి):
లయన్స్ స్ఫూర్తి క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైద్యో నారాయణ హరి అనే నానుడిని గుర్తు చేస్తూ భగవంతుడు మనిషికి జీవాన్ని ఇస్తే వైద్యుడు ఆ జీవానికి పునర్జన్మను అందిస్తారని లయన్స్ స్ఫూర్తి క్లబ్ అధ్యక్షురాలు వెన్న కవిత రెడ్డి అన్నారు.సమాజంలో వైద్యున్ని దేవునితో సమానంగా చూస్తారని, అందుకే ఎంతో ప్రాముఖ్యత ఉన్న రోజు డాక్టర్స్ డే రోజున పలువురు డాక్టర్లను సన్మానించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ సుబ్రహ్మణ్యం,డాక్టర్ దుర్గాబాయి, డాక్టర్ సుధీర్ కుమార్, డాక్టర్ వినయ్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జడ్జీ లక్ష్మీకాంత రెడ్డి, డిసిలు ఇరిగి కోటేశ్వరి, కోన అండాలు, గాదె రమాదేవి, ఎన్సీ రోజా, టి.శ్రీదేవి, ఎం.రమాదేవి, కె.పద్మ, డి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో సతీష్ డప్పు కళా బృందానికి ఘనంగా సన్మానం

గరిడేపల్లి, జులై 1 (జనం సాక్షి):
శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 136 వ శతాధిక కవి సమ్మేళన కార్యక్రమం సందర్భంగా గరిడేపల్లి మండలంకి చెందిన సతీష్ డప్పు కళా బృందం సభ్యులకు ఘనంగా సన్మానం చేశారు. ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు ప్రముఖ కవి కత్తిమండ ప్రతాప్, సంస్థ జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, సంస్థ జాతీయ అధ్యక్షులు ఈశ్వరి భూషణం, ప్రముఖ కవి తెరస అధ్యక్షులు కేంద్ర సాహిత్య సమితి మండల సభ్యులు డాక్టర్ నాగేశ్వరం శంకర్, జిల్లా అధ్యక్షులు పోతుగంటి వీరాచారి గార్లచే చిరు సన్మానం అందుకున్నారు. ఈ సందర్భంగా డప్పు కళా బృందం సభ్యులను పలువురు అభినందనలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వంద మందికి పైగా వివిధ ప్రాంతాల నుంచి కవులు పాల్గొని కవితా గానం చేశారు. సతీష్ డప్పు కళా బృందం ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డప్పు టీమ్ లీడర్ అమరవరపు సతీష్ టీమ్ సభ్యులు అప్పన్నపేట గ్రామానికి కల్పన, స్వరూప, నాగమణి, సుజాత, దిర్సించర్ల గ్రామానికి చెందిన అపర్ణ, పొనుగోడు గ్రామానికి చెందిన రాణి, రజిత, కీతవారిగూడెం గ్రామానికి చెందిన వీరబాబు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు నెలకు 6వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలి : సీఐటీయూ



నల్గొండటౌన్, జులై 01(జనంసాక్షి): 50 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ద్వారా నెలకు 6000 పెన్షన్ ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కమ్మరి వడ్రంగి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నలగొండ పట్టణ కమిటీ సమావేశం సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో కార్మికులకు గుర్తింపు కార్డులు తీసుకునేటప్పుడు వివిధ సంక్షేమ పథకాలకు అప్లై చేసుకునేటప్పుడు సర్వర్ నెట్టు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. గతంలో కార్మికుడి కార్డు విషయం ఏ స్టేజిలో ఉందో తెలుసుకోవడానికి ఒక యాప్ ఉండేదని ఈ మధ్యకాలంలో యాప్ పని చేయడం లేదని దాని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రసూతి సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న సందర్భంలో కార్డుదారులు ఒకరు మాత్రమే మీ సేవలో తంబు వేసే పద్ధతి ఉండేదని ఇప్పుడు లబ్ధిదారులతోపాటు బాలింతరాలు తంబు వేయాలని నిర్ణయించడం వలన మీసేవ దగ్గర చిన్న పిల్లలతో గంటల తరబడి నిలబడవలసి వస్తుందని అన్నారు. మీ సేవలో టెంపరరీ డిజేబుల్ క్లెయిమ్స్ దరఖాస్తు కావడంలేదని అన్నారు. ఆధార్ అప్డేట్ రెన్యువల్ అప్డేట్ ఎల్ఓలకు అనుమతివ్వాలని కోరారు. కార్మిక శాఖలో ఖాళీ పోస్టుల కారణంగా లబ్ధిదారుల దరఖాస్తులు విచారణ, మంజూరు చేయడంలో జాప్యం జరుగుతుందని వెంటనే ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య యూనియన్ అధ్యక్షులు సలివొజు సైదాచారి, కార్యదర్శి దాసోజు ప్రభు చారి, ఉపాధ్యక్షులు ఎండి శంషుద్దీన్, కావుసపల్లి సురేష్, మారోజు బ్రహ్మాచారి, గడగోజు వెంకటాచారి ,మోపురి వెంకటాచారి, పోలోజు వెంకటాచారి, సత్యనారాయణ చారి, మహేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## పది ఎకరాల సాగు చేసే రైతులకు రైతు బంధు ఇవ్వాలి..



నేరేడుచర్ల (జనంసాక్షి):
రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు మేరకు డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఆధ్వర్యంలో మండలంలో రైతు భరోసా అమలు పై రైతుల అభిప్రాయ సేకరణ కొరకు మండల కేంద్రంలోని,నేరేడుచర్ల, చిల్లేపల్లి, పెంచికాల్ దీన్నే,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో నందు సర్వ సభ్య మహాజన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు పథకం అమలు పై రెట్టుతులు సలహాలు,తమ అభిప్రాయాలను అధికారులకు విన్నవించారు.రైతుల సలహాలు సూచనలను ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసిన అధికారులు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతు బంధు కేవలం పది ఎకరాల వ్యవసాయం సాగు చేసే రైతుల భూములకే రైతు బంధు కల్పించాలని, కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు సంధ్యారాణి ,మండల వ్యవసాయ అధికారి జావేద్,సీనియర్ వ్యవసాయ అధికారి చంద్రకళ,పిఎసిఎస్ చైర్మెన్ మలిగిరెడ్డి రమణ రెడ్డి, వ్యవసాయ విస్తరణ,నిర్మల డైరెక్టర్లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణిలో డాక్టర్స్ డే వేడుకలు

కొత్తగూడెం, జూలై 1(జనం సాక్షి ) లక్ష్మీదేవిపల్లి త్రివేణి పాఠశాల విద్యార్థులు డాక్టర్స్ డే పురస్కరించుకొని పట్టణంలోని ప్రముఖ వైద్యులను సన్మానించారు. రంగారావు, సందీప్ చిల్డ్రన్ హాస్పిటల్, రాజశేఖర్ అయ్యప్ప, స్రవంతి హాస్పిటల్స్, ప్రవీణ్ రెడ్డి, ప్రవీణ్ ఎమర్జెన్సీ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులను త్రివేణి విద్యార్థులు కలిసి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ డాక్టర్స్ దైవ స్వరూపమని, వారికి ఉన్న సహనానికి జోహార్లని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్, సి ఆర్ ఓ మురళీకృష్ణ, పాఠశాల ప్రిన్సిపల్స్ వైవి సురేష్, శ్రీనివాస్ సింగ్, వైస్ ప్రిన్సిపల్ సౌజన్య పాల్గొన్నారు.

## రెయిన్ బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు




కొండమల్లేపల్లి జూలై 1 జనం సాక్షి :
కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని రెయిన్ బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల చేత ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు విద్యార్థులు డాక్టర్స్ డే వేడుకలను ఆడంబరంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులు స్పెషలైజేషన్ చేసిన వైద్యుల విధులను నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సమాజంలో వైద్యుల విశిష్టత ప్రాముఖ్యతను వివరించారు అంతేకాక విద్యార్థులకు పలు ఆరోగ్య సూత్రాలు శుభ్రత పరిశుభ్రత వంటి అంశాలపై వివరించారు వైద్యులు తన కోసం కాకుండా ఇతరుల కోసం సమాజం కోసం ప్రజల ప్రాణాలను కాపాడటానికి ఎంతగానో కృషి చూసే ఏకైక వృత్తి వైద్య వృత్తి అన్నారు మన పాఠశాలలో చదువుకునే విద్యార్థులందరూ అన్ని రంగాలలో రాణించాలని క్రమశిక్షణతో అంకితభావంతో సమయపాలన చేసుకుంటూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఆర్టీసీ కార్మికులకు హైయర్ పెన్షన్ చెల్లించాలి :సీఐటీయూ

నల్గొండటౌన్, జులై 01(జనంసాక్షి)
ఆర్టీసీ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం హయ్యర్ పెన్షన్ చెల్లించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ,ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ నల్గొండ డిపో దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ టీజీఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను నల్లగొండ డిపో ముందు ఆవిష్కరించి కార్మికులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ చట్టాన్ని నిర్వీర్యం చేసి పెన్షన్ కుదించే చర్యలు విడనాడాలని అన్నారు. 2014 లో హయ్యర్ పెన్షన్ రిజెక్ట్ చేయబడ్డ 7373 మందికి న్యాయం చేయాలని కోరారు. డిమాండ్ నోటీస్ లెక్కల షీటును కార్మికులకు ఇవ్వాలని ఆ నోటీసుతోపాటు చట్ట ప్రకారం పెన్షన్ ఎంత వస్తుందో తెలియజేయాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు వెలవరించి నేటికీ 20 నెలలు గడిచిందని తీర్పు అమలు చేయడంలో ఈపీఎఫ్ ఆర్పిఎఫ్ లు అనేక సమస్యలు సృష్టిస్తున్నారని అన్నారు. డిమాండ్ నోటీస్ జారీ చేసిన తర్వాత మూడు నెలల గడువు లోపల చెల్లించవచ్చని సర్కులర్ ఇచ్చినప్పటికీ ప్రస్తుతం 60 నుండి 70 రోజుల సమయం మాత్రమే ఇవ్వడం వల్ల కార్మికులు డబ్బులు చెల్లించే అవకాశం కోల్పోతున్నారు. డిమాండ్ నోటీసులు ఏ లెక్కల ఆధారంగా లెక్కించారో ఆ లెక్కలు కార్మికులకి ఇవ్వడం లేదు తమకు వచ్చిన డిమాండ్ నోటీసులో డబ్బులు చెల్లిస్తే తనకు పెన్షన్ ఎంత వస్తుందో తెలియడం లేదు కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రావిడెంట్ ఫండ్ కమిషన్ దృష్టికి సిఐటియు తీసుకువెళ్లిందని గుర్తు చేశారు. తక్షణమే ఆర్టీసీ కార్మికుల పెన్షన్ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ ఉపాధ్యక్షులు ఆర్ శ్యామ్ సుందర్, లింగయ్య, రాములు , శంకర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలి



హుజూర్ నగర్, జులై 1 (జనంసాక్షి):
ఉపాధి కూలీలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ పనిచేస్తున్న ప్రదేశంలో ఉపాధి కూలీలు ప్రమాదవశాత్తు మరణిస్తే 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, అంగవైకల్యం ఏర్పడితే 10 లక్షలుఎక్స్గ్రేషన్ చెల్లించాలని ఆయన కోరారు. ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నవిషయం బహిర్గతమైందని, రోజుకు రెండుసార్లు ఫోటో అప్లోడ్ చేసే విధానం వల్ల ఉపాధి కూలీలు అనేక అవస్థలు పడుతున్నారని, పనిచేసే చోట కల్పించాల్సిన కనీస సౌకర్యాలు కల్పించకపోవడం కూడా ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే భాగంలో కుట్ర అని, పెరుగుతున్న నిత్య అవసర వస్తువుల ధరలను గమనంలో ఉంచుకొని రోజుకు 600 రూపాయల కూలీలతో పాటు సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని, గ్రామం నుంచి పని చేసే ప్రదేశానికి కూలీలకు ఆటో సౌకర్యం కల్పించాలని, వికలాంగులకు వారు చేయగలిగే పని మాత్రమే చూపించాలని ఆయన వినతిపత్రంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్, పట్టణ సిపిఐ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, సహాయ కార్యదర్శి జడ వెంకన్న, మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య, మేళ్లచెరువు మండల సిపిఐ కార్యదర్శి సారెడ్డి పాపిరెడ్డి, ప్రజారాజ్యబండలి జిల్లా అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు జక్కుల రమేష్, ప్రజా కళాకారుడు కొట్టు బాబు, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి.వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో డాక్టర్స్ చార్టెడ్ అకౌంటెంట్ దినోత్సవం



నేరేడుచర్ల( జనంసాక్షి):
నేరేడుచర్లలో వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్స్ డే చార్టెడ్ అకౌంటెంట్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పున్న నాగిని.స్థానిక ప్రముఖ వైద్యులు స్వప్న.చార్టెడ్ అకౌంటెంట్ సాయి వినీతలను శాలువాలతో పూలమాలతో జ్ఞాపకలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి.జూన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి తాళ్లూరు శ్రీనివాస్, కోశాధికారి జూలూరు అశోక్, వనిత క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకు కవిత, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు,పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు కందిబండ వాసంతి, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు గొళ్ల సుధాకర్, .కందిబండ శ్రీనివాసరావు, ఊట్కూరు నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు ప్రత్యక్ష దైవాలు

చంద్రుగొండ జూలై 1 (జనంసాక్షి ):
పునర్జన్మనిచ్చే ప్రత్యక్ష దైవాలు వైద్యులని స్థానిక పిహెచ్సి వైద్య సిబ్బంది స్పష్టం చేశారు. సోమవారం అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యాధికారులు తనూజ, హోమియోపతి వైద్యులు ప్రవీణ్ కుమార్ లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఇమామ్, ఫార్మసిస్ట్ లక్ష్మి, స్టాఫ్ నర్స్ లావణ్య, రమాదేవి, సిస్టర్ ను భవాని, రాధమ్మ, ఎల్ టీ కిరణ్, పుణ్యవతి, కుమారి,ప్రశాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి, పరిష్కరించాలి

### అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ నాయక్

ఖమ్మం బ్యూరో, జూలై1(జనంసాక్షి)
ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి, సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు ఇస్తూ ఫార్వార్డ్ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల నుండి బోడ సక్రియా, తనకు పుట్టకోట గ్రామంలో సర్వే నెం. 39 లో 12 కుంటల భూమి ఉన్నట్టు, పాస్ బుక్ ఇప్పించగలందులకు కోరగా, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ ని అదనపు కలెక్టర్ చర్యలకై ఆదేశించారు. పెనుబల్లి మండలం చౌడవరం నుండి గుర్రం వెంకటేశ్వర రావు, తనకు వినికిడి లోపం ఉన్నట్లు, ఆసరా పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో ని పరిశీలించి, తగుచర్యకై ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం కు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు హార్వెస్ట్ స్కూల్ యాజమాన్యం పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ ఇవ్వలేదని, విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపగా, జిల్లా విద్యాధికారిని తగుచర్యకై ఆదేశించారు. కారేపల్లి గ్రామం, సింగరేణి మండలం నుండి అలగడి పద్మ, తమకు ప్రభుత్వం ఇచ్చిన ఇనాం భూమి కబ్జాకు గురయినట్లు, తిరిగి తమకు ఇప్పించగలందులకు కోరగా, ఆర్డీవోను విచారించి, తగుచర్యలు తీసుకోవాల్సిందిగా అదనపు కలెక్టర్ ఆదేశించారు. స్థానిక బ్యాంకు కాలని, ఖానాపురం హవెలి నుండి సామినేని వెంకటేశ్వర్లు, తన కుమార్తె కు ఆధార్ కార్డ్ కొరకు అప్లై చేసినట్లు, ఆధార్ అప్రూవ్ కానట్లు తెలుపగా, తహశీల్దార్ ను తగుచర్యకై ఆదేశించారు. ఖమ్మం నుండి ముదిగుండ్ల నాగ అనిల్ కుమార్, తాను మూగ, చెవిటి వాడినని, డిగ్రీ చదివానని, ఉపాధి కోసం ఉద్యోగం ఇప్పించాలని కోరగా, జిల్లా ఉపాధి కల్పన అధికారిని తగుచర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. వైరా, హనుమాన్ బజార్ నుండి డి. నరసింహా రావు, తన కుమారునికి బిసి సంక్షేమ హాస్టల్ లో సీటు కొరకు కోరగా, జిల్లా బిసి సంక్షేమ అధికారిణిని తగుచర్యకై ఆదేశించారు. సింగరేణి మండలం, గ్రామం నుండి కొమ్ము ఉపేంద్రయ్య, తనకు 2020-21లో ఎస్సి యాక్షన్ ప్లాన్ క్రింద మంజూరయిన ఋణానికి సబ్సిడీ విడుదలకు కొరగా, ఇడి ఎస్సి కార్పొరేషన్ కి తగుచర్యకై ఆదేశించారు. ఖమ్మం నుండి డి. సంధ్య డబుల్ బెడ్ రూం మంజూరుకు కోరగా, తహశీల్దార్ కి తగుచర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం

నేరేడుచర్ల (జనంసాక్షి ):
లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు నాగిని,సౌమ్యశ్రీ, సీతామహాలక్ష్మి,శృతి,ధర్మ తేజ,సాయి లను ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని వారి సేవలు అత్యంత విలువైనవని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ చైర్మన్ బట్టు మధు,జోనల్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి,లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, ట్రెజరీ షేక్ యూసుఫ్,ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ,సూర్యనారాయణ రెడ్డి,పూర్వ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, చిత్రం విశ్వనాథ్, సిహెచ్ఓ శ్రీనివాస్,సిబ్బంది హరి సాగర్,సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు

## పర్మినెంట్ టీచర్ పోస్టు లేక విద్యార్థుల ఆందోళన ..

## సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన చేస్తాం..

## గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం



**వైరా,జులై1(జనంసాక్షి)**
కొణిజర్ల మండల కేంద్రం అనుకోని ఉన్న బస్వాపురం వద్ద ఉన్న బాలికలు, బాలురుల, ఆశ్రమ పాఠశాలలను తెలంగాణ గిరిజన సంఘం జిల్లా బృందం సందర్శించి సమస్యలపై సర్వే నిర్వహించారు. విద్యార్థులు , ఉపాధ్యాయులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనేక సమస్యలు ఉన్నాయని వాటిని రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.బాలికలు ఉన్న ఆశ్రమ పాఠశాలలో దాదాపు 183 మంది ఉన్నారు. బాలురు ఉన్న ఆశ్రమ పాఠశాలలో 172 మంది విద్యార్థులు ఉన్నారు. జిల్లావ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలకు పర్మనెంట్ టీచర్ పోస్టులు లేక విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, వెంటనే గిరిజన సంక్షేమ శాఖ, ఆశ్రమ పాఠశాలలకు పర్మనెంట్ టీచర్ పోస్టులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇంగ్లీష్ విద్య అందించడానికి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులను నియమించాలని అభిప్రాయపడ్డారు. బాలికలు ఉన్న ఆశ్రమ పాఠశాల వెనుక భాగాన ప్రహరీ గోడ నిర్మించక పోవడం వలన రక్షణ లేకుండా ఉందని వెంటనే ఐటీడీఏ అధికారులు ప్రహరీ నిర్మించాలని డిమాండ్ చేశారు. అదనపు తరగతి గదులతో పాటు, వంటశాల, మరుగుదొడ్లు నిర్మించాలని విద్యార్థులు కోరినట్లు ఆయన తెలిపారు. గణితం, జీవశాస్త్రం పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెంటనే వాటిని భర్తీ చేయాలని అధికారుల కోరారు. ఆటస్థలం బాగు చేసి విద్యార్థులకు ఆరో ఆర్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బాలికలు బాలురులకు డైనింగ్ హాల్ లేక తరగతి గదిలోనే భోజనాలు చేస్తున్నారని వెంటనే డైనింగ్ హాల్ నిర్మించి, వార్డెన్లకు ఉండటానికి వసతి గృహంలో భవనాలు నిర్మించి పూర్తిస్థాయిగా వార్డెన్లు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. జిసిసి నుంచి విద్యార్థులకు సరఫరా చేస్తున్న సరుకులు నాసిరకంగా ఉన్నాయని, గిరిజన సంఘం బృందం పరిశీలనలో వెల్లడైనట్లు భూక్యా వీరభద్రం తెలిపారు. కల్తీకారం, పాడైపోయిన చింతపండు జిసిసి నుంచి అందిస్తున్న అధికారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని నాణ్యమైన సరుకులను ప్రభుత్వం సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యాభివృద్ధికి నిరంతరం గిరిజన సంక్షేమ శాఖ కృషి చేయాలని, మెనూ పెంచి విద్యార్థులకు పౌష్టిక నాణ్యమైన ఆహారం అందించాలని. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి సమస్యల పరిష్కారానికి ఆందోళనలు చేపడతామని భూక్యా వీరభద్రం ప్రభుత్వానికి తెలిపారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు కూడా సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. సర్వేలో గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు తేజావత్ సీతారాములు నాయక్, గిరిజన సంఘం కొణిజర్ల మండల కార్యదర్శి బానోతు హరిచంద్, ధరావత్ పవన్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ప్రైడ్ ఇండియా అవార్డ్స్ ఉత్తమ సేవలందించిన వైద్యులకు డా.బి.సి.రాయ్ నేషనల్ అవార్డు

## ముఖ్య అతిథులుగా ఫ్యామిలీ కోర్టు జిల్లా జడ్జి అర్చన కుమారి

**ఖమ్మం టౌన్, జూలై,1 (జనంసాక్షి):**
ఖమ్మం నగరంలోని టిటిడిసి భవనం నందు నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా ప్రైడ్ ఇండియా అవార్డ్స్ చైర్మన్ శ్రీనివాస్,ఆర్గనైజింగ్ సెక్రటరీ పప్పుల వేణుగోపాల్ ఆద్వర్యంలో ప్రైడ్ ఇండియా అవార్డ్స్ ఫంక్షన్ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఫ్యామిలీ కోర్టు జిల్లా జడ్జి అర్చన కుమారి,ఎన్ ఆర్ ఐ ఫౌండేషన్,విశ్వ హిందూ పరిషత్ చైర్మన్ బోనాల రామ కృష్ణ,పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఫ్యామిలీ కోర్టు జడ్జి అర్చన కుమారి మాట్లాడుతూ...జాతీయ వైద్యుల దినోత్సవం డా.బి.సి.రాయ్ పేరు మీద జరపడం, అలాగే ఉత్తమ సేవలందించిన వైద్యులకు ఆయన పేరు మీద నేషనల్ అవార్డు ఇవ్వటం చాలా సంతోషకరమైన విషయం అన్నారు.డాక్టర్ లు దేవుళ్ళతో సమానం అని ఈ గౌరవం ఎప్పటికీ నిలవబెట్టుకోవాలని ఆమె తెలియజేశారు.అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్, డాక్టర్ కావ్య,డాక్టర్ స్రవంతి గైనకాలజిస్ట్ లను డా.బి.సి.రాయ్ నేషనల్ అవార్డులను అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షణ,ఆయుష్మాన్ భారత్ ఖమ్మం జిల్లా సి.ఎమ్. ఓ రాజ శేఖర్, డా.గోపి కృష్ణ, శారద కాలేజీ నర్సింగ్ విద్యార్డులు తదితరులు పాల్గొన్నారు.



# ఆ దంపతులకు వైద్యము, ప్రజా సేవ రెండు కళ్ళు

సత్తుపల్లి జులై 1(జనం సాక్షి)
ఒకవైపు ప్రజా నేతలుగా ప్రజా సేవ..మరోవైపు వైద్యులుగా రోగులకు ఆదంపతులు వైద్యసేవలు అందిస్తున్నారు.డాక్టర్స్ డే సందర్బంగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లను లైవ్ స్వచ్ఛంద సేవా సంస్థ శాలువాతో సత్కరించింది. డాక్టర్ రాగమయికి పెన్సిల్ అర్ట్ తో గీసిన చిత్ర పటాన్ని అందచేసారు.ఈ సందర్భంగా లైవ్ సంస్థ సభ్యులు మాట్లాడుతూ ప్రజా సేవ,వైద్యము రెండు కళ్ళుగా భావించి సేవలందిస్తున్న రాగమయి దయానంద్ దంపతులను డాక్టర్స్ డే సందర్భంగా తమ సంస్థ తరపున సత్కరిస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో లైవ్ నిర్వాహకులు రామకృష్ణ, నాగేశ్వరరావు, గంద్ర కిషోర్ కుమార్ రెడ్డి, మధుసూదన రాజు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

చిట్యాల జులై 01(జనం సాక్షి):
చిట్యాల మున్సిపాలిటీలో 2వ వార్డ్ సుందరయ్య కాలనీ చెందిన పొన్నాల మంగమ్మ మనవడు ఆరోగ్య పరిస్థితి బాగోలేదు అని తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం 10వేల రూపాయల ఆర్థిక సహాయం పంపించడం జరిగింది.అట్టి రూ.లనిజిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మాజీ ఎంపీటీసీ ఎద్దుల పూరి కృష్ణ, కౌన్సిలర్ కోనేటి కృష్ణ, ఏర్పుల పరమేష్ లు ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సాగర్ల గోవర్ధన్, బొబ్బలి రామ్ రెడ్డి, ఎల్ల మల్లేష్, కొసనం అశోక్, గుంటోజు శ్రీనివాస్ చారి, సిలువేరు శేఖర్, పీట్ల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ జిల్లా స్థాయి క్లాసులు జయప్రదం చేయండి..

## పోతినేని సుదర్శన్



మధిర ఆర్.సి జులై 01(జనంసాక్షి)
సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు స్థానిక శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు జులై 13, 14,15 తేదీలలో మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు పోతినేని సుదర్శన్ తెలియజేశారు. జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల జయప్రదం కోసం స్థానిక బోడెపుడి భవన్ నందు పార్టీ పట్టణ మండల కమిటీలో సంయుక్త సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు జిల్లా నాయకులు శీలం నరసింహారావు మండల పట్టణ కార్యదర్శులు మందా సైదులు మండవ పనింద్ర కుమారి మరియు సిపిఎం పార్టీ కమిటీ సభ్యులు హాజరయ్యారు. క్లాసులో జయప్రదం కోసం ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. మారుతున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో దేశ సమైక్యత సమగ్రతలతో పాటు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం ప్రజా సమస్యలపై రైతాంగ సమస్యలపై కార్మికుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేయబడిన సుమారుగా 400 మంది సిపియం కార్యకర్తలు శిక్షణ పొందనున్నట్లు తెలియజేశారు.

# వైద్యులారా వందనం ... తీర్చుకోలేం మీ రుణం..

## మాటూరు పేట ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లకు సన్మానం



మధిర. ఆర్.సి జులై 01(జనంసాక్షి)
జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సోమవారం మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ వైద్య దినోత్సవ సందర్భంగా వైద్యులను సన్మానించడానికి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వైద్యారోగ్య శాఖ సిబ్బంది, మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్ హెచ్ వీరబాబును ఘనంగా సన్మానించారు.వారి సేవలను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా వైద్యం సక్రమంగా అందటానికి డాక్టర్ వీరబాబు చేస్తున్న కృషిని వారు కొనియాడారు అంతేకాక పేద ప్రజల కోసం ప్రత్యేకంగా గ్రామాల్లోని వైద్య సేవల కోసం అనేక రకాల పరీక్షలతో పాటు వైద్య సేవలు మరియు కావలసిన మందులు రోగులకు అందజేయడంతో గ్రామస్తులు ఆనంద పడుతున్నారన్నారు జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా పలువురు డాక్టర్లను కొనియాడారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఈ.ఓ శరత్ బాబు, హెల్త్ సూపర్వైజర్ భాస్కర్ రావు, డేటా ఎంట్రీ ఆపరేటర్ కిరణ్, స్టాఫ్ నర్స్ రజిని, ఫార్మసిస్ట్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ పుతిలి బాయ్ మహిళా వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ మహాలక్ష్మిలకు ఫ్రీ బస్సు స్మార్ట్ కార్డులు..

## ఆధార్ స్థానంలో కొత్త కార్డులు

## ప్రతి ఒక్కరూ ఇక ఈ కార్డులు తీసుకోవాల్సిందే

## ఆర్టీసీలో ఇక డిజిటల్ పేమెంట్స్

ఖమ్మం బ్యూరో,:జులై 1(జనంసాక్షి)
తెలంగాణలో మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్ ప్రయాణం మరింత సౌకర్యవంతంగా సాగేలా సర్కారు చర్యలు తీసుకుం టోంది. రేవంత్ సర్కార్ఇప్పటికే ఆధార్ కార్డు చూపించి మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. అందుకే దీన్ని మరింత సులభతరం చేసేందుకు ఆర్టీసీ మరో ఆలోచనకు శ్రీ కారం చుట్టింది.ఉచిత ప్రయాణం లబ్ధిదారు లకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేయాలని ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే ఉచిత ప్రయాణ లబ్ధిదారు లకు ఈ స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తీసుకు రానుంది.ఇప్పటి వరకు వివిధ వర్గాల కు అందజేస్తున్న బస్ పాస్ మాదిరిగానే ఈ మహాలక్ష్మి పథకంకు సంబంధించిన స్మార్ట్ కార్డులు కూడా జారీ చేస్తారు. వీటిని కూడా మరింత స్మార్ట్గా మార్చేం దుకు ప్రయత్నాలు సాగు తున్నాయి.



# దేవతామూర్తుల ప్రతిరూపాలే వైద్యులు

## వైద్యులను సన్మానించిన నడక సాదకులు



ఖమ్మం టౌన్,జూలై 01(జనంసాక్షి)
ఖమ్మం: పెవిలియన్ గ్రౌండ్ లో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు. దేవతామూర్తుల ప్రతిరూపాలే వైద్యులని, వైద్యో నారాయణ హరి అంటారు. అందువల్ల వైద్యులను గౌరవించాలని ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బుడిగం శ్రీనివాస్ తెలిపారు. ఈరోజు ఉదయం పెవిలియన్ గ్రౌండ్ లో జాతీయ వైద్యుల దినోత్సవం వేడుకలు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైద్యులు డాక్టర్ సామినేని సీతయ్య, డాక్టర్ పేర్ల ఆదిశంకర్ రావు, డాక్టర్ పేర్ల శోభాదేవి, కాకుమాని నర్సింహారావు, శ్రీరాములు, శ్రీనాథు లను ఘనంగా సన్మానించారు, అనంతరం బుడిగం శ్రీనివాస్ మాట్లాడుతూ. భారతదేశంలో గత 32 సంవత్సరాలుగా 1991 నుండి ప్రతి సంవత్సరం జూలై 01న జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని తెలియజేశారు. పురాణ మరియు ప్రఖ్యాత వైద్యుడు బిధాన్ చంద్ర రాయ్, రాజకీయవేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు మరియు విద్య కోసం న్యాయవాది. వైద్యులు దేశ సైనికులు, సరిహద్దుల్లో పోరాడకుండా తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రాణాలను కాపాడేందుకు మరియు ఆయుష్షును మెరుగుపరచడానికి అంకితభావంతో పని చేసే వారని. మానవ ఆరోగ్యం పట్ల వారి సహకారం అంచనాలకు మించిందని సాధారణ ప్రజలను రక్షించడానికి కోవిడ్-19, డిసీజ్ ఎక్స్, ప్లేగు, ఫ్లూ, ఎయిడ్స్, ఎబోలా మరియు ఇతరుల వంటి మహమ్మారి పరిస్థితికి వైద్యులు ఎల్లప్పుడూ మొదటగా స్పందిస్తారని కొనియాడారు. అదేవిధంగా భారతదేశంలో, డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ ఆరోగ్య రంగానికి ఆయన చేసిన సేవలకు నివాళులు అర్పించేందుకు 1991 జూలై 01న జాతీయ వైద్యుల దినోత్సవాన్ని మొదటిసారిగా జరుపుకున్నారని. డాక్టర్ బిసి రాయ్ పుట్టినరోజునే చనిపోయిన రోజైన వ్యక్తి, జూలై 01, 1882న జన్మించారు 1962 జూలై 01న మరణించారని, ఇది ఒక విచిత్రమైన యాదృచ్ఛిక మన్నారు. డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ 1 జూలై 1882 - 1 జూలై 1962 సుప్రసిద్ధ వైద్యుడు, విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక కార్యకర్త మరియు రాజకీయవేత్త. అతను 1948 నుండి 1962 వరకు 14 సంవత్సరాలు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా కూడా ఉన్నారని. ఫిబ్రవరి 4, 1961 న, అత్యున్నత భారతీయ పౌర పురస్కారం "భారత్ రత్న" అందుకున్నారని. రాయ్ తన జీవితాన్ని ప్రజలకు ఇచ్చాడని, చాలా మంది వ్యక్తులకు చికిత్స చేశాని మిలియన్ల మందికి స్ఫూర్తినిచ్చాని. ఆయన మహాత్మా గాంధీకి వ్యక్తిగత వైద్యుడు కూడా అని తెలిపారు. వైద్యం, సైన్స్, ప్రజా వ్యవహారాలు, తత్వశాస్త్రం, కళలు మరియు సాహిత్యం వంటి రంగాలలో పనిచేస్తున్న ప్రముఖ వ్యక్తిని గుర్తించడానికి 1976 సంవత్సరంలో బిసి రాయ్ జాతీయ అవార్డు అతని జ్ఞాపకార్థం స్థాపించాన్నారని తెలిపారు. వైద్యుల ప్రాముఖ్యత మరియు పాత్ర సమాజంలో వైద్యులకు కీలక పాత్ర ఉందని వైద్యులు జీవితాలను రోగుల శ్రేయస్సు కోసం అంకితం చేస్తున్నారని, వ్యాధి లేదా పరిస్థితి నుండి వేగంగా కోలుకోవడంలో వారి జీవన నాణ్యతను మెరుగు పరచడంలో సహాయం చేస్తున్నారని. వైద్య శాస్త్రాన్ని బాగా అర్థం చేసుకుంటూ రోగుల వైద్య పరిస్థితులకు చికిత్స చేయడానికి మరియు ఆయుర్దాయం పొడిగించడానికి జ్ఞానాన్ని అంకితం చేస్తున్నారని రోగులు, వారి బంధువులు దాడులు చేసినా వైద్యులు పట్టు వదలని సంఘటనలు అనేకం. సాధారణ ప్రజల కోసం వారి వైద్య సేవలను కొనసాగిస్తూనే ఉన్నారని. వైద్యుల సహకారం అవిశ్రాంత కృషిని ఎవరూ మరచిపోలేరని ఉద్ఘాటించారు.సమాజంలో వైద్యుల పాత్రల ప్రాముఖ్యతను గుర్తించి, ప్రశంసించేందుకు భారతదేశంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని ఇది వైద్యులు రోగి సంరక్షణకు అందించిన ప్రాముఖ్యత, ముఖ్యమైన పాత్రలు బాధ్యతలను తెలుసుకోవడానికి సాధారణ ప్రజలకు సహాయపడుతుందని తెలిపారు. ఈ ప్రత్యేక రోజున, ప్రతి భారతీయుడు తమ దేశ ఆరోగ్యాన్ని మెరుగు పరచడానికి తమ జీవితాలను అంకితం చేసే నైపుణ్యం కలిగిన వైద్య నిపుణులను కలిగి ఉన్నందుకు గర్వ పడాలని మరియు వైద్య అత్యవసర పరిస్థితుల్లో వారి కృషి మరియు సహకారానికి కృతజ్ఞతలు తెలుపు తున్నారని ప్రతి భారతీయ పౌరుడు తప్పనిసరిగా నివాళులర్పించాలని మరియు వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు మరియు మహమ్మారి పరిస్థితులను అధిగమించడంలో సాధారణ ప్రజలకు సహాయం చేయడంలో ప్రతి వైద్యుడి ప్రయత్నాలను అభినందించాలని. వైద్య సిబ్బంది వైద్యులు మరియు నర్సులు వీరోచిత ప్రయత్నాలు చెరగనివని నేడు, ప్రపంచం కరోనావైరస్ నుండి విముక్తి పొందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కొండమీది వెంకట్, సుదర్శన్, రాకం శ్యామ్ బాబు, నర్సింహారావు, దామోదర్ రెడ్డీ కార్మిక నేత మంద వెంకటేశ్వర్లు విజకుమార్, పులగర భాస్కర్ రావు, దామోదర్ రెడ్డి, హరిబాబు ,అమిర్ అలీ, వెంకట్ బాబు, రామనాథం, శౌంరి వెంకట్,అంబాల వెంకటేశ్వర్లు, వేణు, జ్యోతి, మంగ,రమ, సబిత తదితరులు పాల్గొన్నారు..

## ఫుల్ వీల్స్ తో రోడ్డెక్కితే ట్రాక్టర్ సీజ్

### ఎస్ ఐ ఎస్ కే షాకీర్



**కల్లూరు, జూలై1 (జనం సాక్షి):** మండలంలో ట్రాక్టర్ యజమానులు ఎవరైనా ఫుల్ వీల్సులతో తారు రోడ్డు ఎక్కి వాహనాలు నడిపినట్లయితే ట్రాక్టర్లను సీజ్ చేయడం జరుగుతుందని ఎస్సై ఎస్కే షాకీర్ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం కావడంతో వ్యవసాయ పనులు ప్రారంభిస్తున్న తరుణంలో రైతులు పంట పొలాలు దమ్ములు చేయడానికి ట్రాక్టర్ దమ్ము చక్రాలతో పనిచేస్తుంటారు. ఎవరైతే దమ్ములు చేస్తున్నారో ఫుల్ వీల్స్ తీసుకు వెళ్లేటప్పుడు ఇంటిదగ్గర ట్రాక్టర్ల మీద తీసుకొని వెళ్లి పని ప్రదేశంలో దించుకోవాలని ఆయన తెలియజేసినారు. ఫుల్ వీల్స్ చక్రాలను తారు రోడ్లపై నడపవద్దని ఆయన అన్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలతో తారు రోడ్లను ఏర్పాటు చేశారు వాటిని జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఫుల్ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్లను పాడు చేయటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాక్టర్ కు ఇన్సూరెన్స్ ఉండాలని, ట్రాక్టర్ నడిపేటప్పుడు ఎటువంటి సౌండ్ బాక్సులు ఉపయోగించకుండా వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రోడ్లను పాడు చేస్తే ఆర్ అండ్ బి యాక్ట్ ప్రకారం సీజ్ చేయటం, రెండు రెట్లు జరిమానాలు విధించడం, పోలీసు శాఖ ద్వారా చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వర్షాకాలం సీజన్ అయిపోయే వరకు ఎవరు రోడ్లను పాడు చేయకుండా దమ్ము చక్రాలు లను రోడ్లపై కి తీసుకురావద్దని సూచించారు . ప్రజల రక్షణ దృష్టిలో పెట్టుకొని ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లు సహకరించాలని ఆయన కోరినారు.

## ఆత్మీయ సమ్మేళనం

రఘునాథ పాలెం జూలై 01,(జనం సాక్షి)
మండల రేగులచలక గ్రామ మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండపల్లి సత్యం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు హాజరైనారు , కోయచలక గ్రామం మాజీ ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు అధ్యక్ష వహిస్తూ ఉభయ గ్రామంలోని ( కోయచలక. రేగులచలక) ప్రధాన సమస్యలు లింక్ రోడ్లు ఇంది రమ్మ ఇల్లు ఇళ్లపట్టాలు పింఛన్లు రేషన్. కార్డులు డబల్ బెడ్రూమ్ సమస్యలు మంత్రి దృష్టికి తేవడం జరిగింది. మంత్రి మాట్లాడుతూ సమస్యలపై సానుకూలంగా స్పందించినారు, ఈ కార్యక్రమంలో యంపిపి గౌరీ జడ్ పి టిసి ప్రియాంక కాంగ్రెస్ పార్టీ నాయకులు మలీదు జగన్ గుత్త వెంకటేశ్వరరావు ఎండపల్లి జగన్మోహన్ వంకాయలపాటి వెంకటేశ్వర్ రావు భూషయ్య మాదంశెట్టి హనుమంతరావు మేళ్లచెరువు రాంప్రసాద్ మాదంశెట్టి సీతారాములు గహ చెరుకూరి ముత్తయ్య చెరుకూరి సీతారాములు , అమరం అప్పారావు ,చెరుకూరి కృష్ణారావు ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలకు చట్టాల పై అవగాహన కార్యక్రమం




ఖమ్మం అర్బన్, జులై 01 (జనం సాక్షి)
ఖమ్మం సోషల్ వెల్ఫేర్ గురుకుల జూనియర్ గర్ల్స్ కళాశాల నందు ఖమ్మం మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సంక్షేమ అధికారి కె రామ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం, ఖమ్మం సిబ్బంది సంకల్ప్/ హెచ్ఇడబ్ల్యు క్రింద 100 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు చట్టాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎచ్ఈ డబ్ల్యూ సిబ్బంది మాట్లాడుతూ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, లింగ వివక్షత, లింగ సమానత్వం, బేటి బచావో బేటి పడావో పథకం గురించి అలాగే బాల్య వివాహాల నిరోధక చట్టం, పోక్సో యాక్ట్, డొమెస్టిక్ వైలెన్స్ యాక్ట్, పోష్ యాక్ట్, మహిళా హెల్ప్ లైన్ 181, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, చైల్డ్ లైన్ నంబర్ 1098లపై విద్యార్థినులకు వివరించారు. కార్యక్రమంలో సత్యమార్గం ఎన్జీవో డైరెక్టర్ శ్రీ లక్ష్మి, డిఎచ్ఈ డబ్ల్యూ సిబ్బంది జండర్ స్పెషలిస్ట్ ఎస్డీ సమీన్ , పి.ప్రమీల, ఫైనాన్షియల్ లిటరసీ కే సతీష్ అలాగే సఖి సిబ్బంది కే సరిత, డివి లీగల్ కౌన్సిలర్, కాలేజీ ప్రిన్సిపల్ ఎస్ విజయలక్ష్మి కళాశాల స్టాఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పోడు పెట్టాలివ్వాలని కలెక్టర్ కు వినతి



వైరా,జులై1(జనంసాక్షి)
కొణిజర్ల మండలం, ఎల్లన్న నగర్ లో గిరిజన, పేదలకు పోడుభూములకు పెట్టాలివ్వాలని సోమవారం ఖమ్మంలో కలెక్టర్ కు ప్రతినిధిబృందం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ నాయకులు నునావత్ శ్రీనువాస్ మాట్లాడుతూ,15 నుండి 20సం. లనుండి పోడుచేసుకుని జీవిస్తున్న గిరిజన, పేదలకు పోడుభూములకు పట్టాలను గత టీ ఆర్ ఎస్ ప్రభుత్వం, ముఖ్యంగా స్థానిక మంత్రిగా పని చేసిన వారు పట్టాలను ఇవ్వకుండా అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడవిభూములకు పట్టాలు లేకపోవడం వలన బ్యాంక రుణాలు, రైతు బంధు రావడం లేదన్నారు. పేదలకు వ్యవసాయ పరికరాలు, ఉచిత ఎరువులు,పురుగు మందులు,విద్యుత్ సౌకర్యం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పట్టాలు వస్తాయో రావోనని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోతిలాల్,భూక్యా శ్రీను, కీమ్య, నునావత్ నీల, చీన్య, ధరవత్ మత్రు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభను జయప్రదం చెయ్యండి

టేకులపల్లి జూలై 1 (జనం సాక్షి):భూమి సమస్యను తన ఆజెండా పైకి తెచ్చిన కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి ప్రదర్శన సదస్సు ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో జూలై 4న జరగనున్నదని దీనికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ కోరారు. సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ నిజం రాచరిక భూస్వామ్య వ్యవస్థ పునాది వినగా ఉన్న ఆ రోజుల్లోనే తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించి భూములను భూస్వాముల చేతుల్లోంచి ప్రజలకు పంచి పెట్టడంలో ప్రధాన పాత్ర పోషించి తెలంగాణ సాయుధ పోరాటం తొలి అమరవీరుడిగా కామ్రేడ్ దొడ్డి కొమరయ్య చరిత్రలో నిలిచిపోయారని వారు అన్నారు. 76 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఇంకా భూమి సమస్య అలానే ఉందని భూమి సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని వారు అన్నారు.ఇంకా భూమి భుక్తి విముక్తి కోసం పోరాటాలు సాగుతూనే ఉన్నాయని వారన్నారు. 1946 నుండి 52 వరకు సాయుధ పోరాటంలో 4,000 మంది ప్రాణాలు కోల్పోయారని 2000 గ్రామాలు ప్రజారాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నాయని 10 లక్షల ఎకరాల భూములను ప్రజలు స్వాధీన పరుచుకున్నారని కుల మతాల కతీతంగా ప్రజలు ఐక్యమై ఈ పోరాటం కొనసాగించారని వారు అన్నారు. దొడ్డి కొమరయ్య వారసత్వంతో అనేకమంది గోదావరిలోయ ప్రతిఘటన పోరాటాల రూపంలో నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం కోసం రామ నరసయ్య,కట్ట నరసింహారెడ్డి,విక్రమ్, లింగన్న,కోటన్న, ఎల్లన్న, దొరన్న, బాటనలు కాచినపల్లి అమరులు ముస్లిం అమరులు ఇలా ఎంతోమంది తమ అమూల్యమైన ప్రాణాలను ఈ విప్లవద్యమంలో ప్రాణాలు అర్పించారని వారన్నారు. వారి ఆశయ సాధనలో నేడు మలిదశ పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే దొడ్డి కొమరయ్య వర్ధంతి సభ ఖమ్మంలో నిర్వహిస్తున్నారని దీనికి ప్రజలు ప్రజాస్వామ్య వాదులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎట్టి నరసింహారావు గుగులోతు రామచందర్,నాయకులు ధరావత్ వెంకన్న,బానోతు వెంకట్రాం,కోడం రవి తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ కలహాల కారణంతో వ్యక్తి అనుమానస్పద మృతి

గరిడేపల్లి, జూలై 1 (జనం సాక్షి): గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన మృతుడు పెండెం నరేష్, వయసు. 40 సం లు అనునతనికి అతని భార్య పెండెం స్వప్న కు మధ్య గొడవలు జరగడంతో ఇరువురు వేరు వేరు గా ఉంటున్నారు. 19.06.2024 రోజు అతని భార్య స్వప్న అత్త మామ లు మేకపోతుల సైదులు, మేకపోతుల అంజమ్మ లు మృతుని ఇంటికి వెళ్ళి విడాకుల నోటీస్ మీద సంతకం పెట్టమని అతనిని చేతులతో కొట్టడంతో అతను అవమానానికి గురి అయి మనస్థాపం చెంది నిన్న అనగా తేదీ 30.07.2024 రోజు రాత్రి ఇంటి నుండి బయటికి వెళ్ళి గ్రామ శివారులో మామిడి చెట్టుకు మోటార్ కేబుల్ వైరు తో ఉరి వేసుకొని మరణించినాడని మృతుని తల్లి పెండెం యల్లమ్మ ఫిర్యాదు మేరకు వారి పై కేస్ నమోదు చేసి ధర్యాప్తు చేయడం జరుగుతుందని యస్ ఐ ఈట సైదులు తెలిపినారు. వారు ఇరువురికి ఇద్దరు కూతుర్లు కలరు.



## కాంగ్రెస్ పార్టీ సొంత గూటికి చేరిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చింతపల్లి బాలకృష్ణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు

నల్గొండరూరల్, జులై 01(జనంసాక్షి)
ఖమ్మం పట్టణంలో తెలంగాణ రాష్ట్రం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నివాసంలో నల్గొండ మండలం రసూల్ పూర్ గ్రామానికి చెందినటువంటి చింతపల్లి బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు, గతం లో ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయిలో పనిచేసి, బిఆర్ఎస్ లో పార్టీ లో చేరి ప్రస్తుతం సొంత గూటికి చేరుకున్నారు, సొంత గూటికి చేరుకున్నందున కాంగ్రెస్ పార్టీకి చేందినటువంటి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి జాకో ప్రతాప్, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కామళ్ళ సంపత్, కాంగ్రెస్ నాయకులు తీగల నవీన్, సోయల్, మాల మహానాడు చింత కానీ మండల అధ్యక్షులు పట్టేటి గోపయ్య సీనియర్ మాలమాల నాయకులు, మాల మహానాడు చింతకాని, మండల అధ్యక్షులు గామాల రవికుమార్,వనం చిన్నప్ప మాల మహానాడు సీనియర్ నాయకులు, గొర్రె ముచ్చు రత్నాకర్ మండల ఉపాధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మోడీ తెచ్చిన కొత్త చట్టాలను రద్దు చేయాలి

**సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డిమాండ్**

నేరేడుచర్ల( జనంసాక్షి ): మోడీ ప్రభుత్వం తెచ్చిన న్యాయవ్యవస్థలోని మూడు కొత్త చట్టాలను వెంటనే రద్దు చేయాలని లేదా వాటిలో మార్పులు చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గం కన్వీనర్ వాస పల్లయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఆయన నేరేడుచర్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇంగ్లీష్ చట్టాల పేరుతో భారతదేశంలోని న్యాయవ్యవస్థలో ఉన్న ఐపీసీ, సిఆర్పిసి చట్టాలను తొలగించి వాటి స్థానంలో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరికత సురక్ష సంహిత, భారతీయ సాక్ష అదినియమ్ అనే మూడు కొత్త చట్టాలను తెచ్చి న్యాయవ్యవస్థని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. పోలీసులకు అధికారం ఉండే విధంగా 146 మంది ఎంపీలను సస్పెండ్ చేసి దొడ్డిదారిలో కొత్త చట్టాలు తెచ్చారని అన్నారు. బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడే వారిని ప్రభుత్వంపై తిరుగుబాటు చేసే వారిని తెలిసి తెలియక తప్పులు చేసే వారిని కఠినంగా పోలీసులు శిక్షించే విధంగా చట్టాలను రూపొందించారనిఅన్నారు. ప్రజలకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్న ఈ చట్టాలను వ్యతిరేకించాలన్నారు. సమావేశం లో నాయకులు ఎర్రమల శీను, పి ఓ డబ్ల్యు నియోజక వర్గ అధ్యక్షురాలు లక్ష్మి, శ్యామల, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ ,పీవైఎల్ జిల్లా నాయకుడు వాస కరుణాకర్, అంబటి బిక్షం, కోటయ్య, దేవయ్య, ఆనంద్, ఎర్రమల నర్సమ్మ ,లక్ష్మమ్మ, దుర్గమ్మ, రంగయ్య, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



## వైద్యో నారాయణ హరి వైద్యుల సేవలు ప్రశంసనీయం ప్రాణదాతలుగా నిలుస్తున్న డాక్టర్లు మానవతా దృక్పథంతో సేవలందిస్తున్న పలువురు డాక్టర్లు

దేవరకొండ జనం సాక్షి జూలై 1
వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని, వైద్యులు దైవం లాంటి వారని, సమాజంలో వైద్యుల పాత్ర కీలకమైందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ శంకర్ నాయక్ విజయ దంపతులకు శాలువలతో ఘనంగా సత్కరించారు. వీరితోపాటు బంజారా సంఘం నాయకులు పాపా నాయక్, లక్ష్మానాయక్,లక్పతి నాయక్, మరియు దేవరకొండ లయన్స్ క్లబ్ మిత్ర సభ్యులు కృష్ణమాచారి, అంకం చంద్రమౌళి, మాకం మహేష్ లు పూలమాలలతో సత్కరించి వైద్యుల ప్రాముఖ్యతను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యులు ప్రత్యక్ష దైవాలు అని, సమాజంలో వైద్యుల పాత్ర కీలకమైందని, వైద్యుల రంగాన్ని మరింత పటిష్టం చేయాలని అన్నారు. మన ప్రాణాన్ని కాపాడడానికి అహర్నిశలు పనిచేసే వైద్యుల సేవలకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని అన్నారు. కరోనా మహమ్మారి సమయంలో వైద్యులు అందించిన సేవలు గురించి ఎంత చెప్పినా తక్కువేనని పేర్కొన్నారు. ,బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్కరాచారి,ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు రాసమల్ల నాగయ్య ముదిరాజ్, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కూరెళ్ళ కృష్ణ చారి,మునిసి సత్యం, చిత్రం ఏసోబు తదితరులు పాల్గొన్నారు.



# వైద్యులు ప్రాణదాతలు -వైద్యుల సేవలు ఎనలేనివి

**స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూపరిడెంట్ రాములు నాయక్ కి ఘనంగా సన్మానం**

దేవరకొండ జనం సాక్షి జులై 1 ప్రాణాపాయస్థితిలో ఆసుపత్రులకు వచ్చేవారికి వైద్యులు అందించే సేవలు ఎనలేవని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటి అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రి లో డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా జరిపారు. సూపర్డెంట్ డాక్టర్ రాములు నాయక్ ను సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు. వైద్యుల ప్రాముఖ్యతను తెలుపుతూ మెమోరండంను అందజేశారు. తదనంతరం స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటి మాట్లాడుతూ వైద్యో నారాయణ హరి, వైద్యులు భగవంతుడితో సమానం, తల్లిదండ్రులు జన్మనిస్తే వారు పునర్జన్మని ఇస్తారని అన్నారు. వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తిగా ప్రజలకు సేవలు చేస్తున్న వైద్యులకు గౌరవించడం అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్ ,లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, బత్తుల అమర్, వైయస్ కరుణాకర్, భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్, వంగూరు వెంకటేశ్వర్లు, వల్లమల్ ఆంజనేయులు, బుడిగ వెంకటేష్ ,సతీష్ గౌడ్, పగిడిమర్రి శ్రీను ,జయలక్ష్మి, డాన్స్ మాస్టర్ జగన్, చక్రపాణి, రాజకుమార్, వెంకటరెడ్డి ,శ్రీకాంత్ ,రాజు, కరాట మాస్టర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# వైద్య వృత్తి ఎంతో పవిత్రం వైద్యులు ప్రాణదాతలు

## డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి



కొండమల్లేపల్లి జూలై 1 జనం సాక్షి : వైద్యో నారాయణో హరి అంటారు ప్రాణం పోసే వాడు దేవుడైతే, ప్రాణాలను నిలబెట్టే వారు వైద్యులు వైద్యులను దేవుళ్లతో సమానంగా పూజిస్తారు అందుకే వైద్యో నారాయణో హరి అనే సామెత చిరస్థాయిగా నిలిచిందని సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ అన్ని వృత్తుల కెల్లా వైద్య వృత్తి పవిత్రమైనదని మానవీయ సేవ యొక్క కృషిని గుర్తించుట లక్ష్యంగా ప్రతి సంవత్సరం జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నాం అని అన్నారు భారతదేశంలో మొదటిసారిగా 1991 నుండి జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుతున్నారని దేశం కోసం, రోగుల కోసం 81 సంవత్సరాలుగా గొప్ప సేవలందించి వైద్య రంగానికి విశేష కృషి చేసిన డాక్టర్ బి.సి.రాయ్ జయంతిని జాతీయ వైద్యుల దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన డాక్టర్ బి దాన్ చంద్ర రాయ్ బి.సి రాయ్ గొప్ప వైద్యులు అని ప్రఖ్యాత విద్యావేత్త, స్వాతంత్ర సమరయోధులు డాక్టర్ బి.సి.రాయ్ బెంగాల్ ప్రెసిడెన్సీ లోని బీహార్ రాష్ట్ర పాట్నా జిల్లాలోని బ్యాంకి పూర్‌లో ప్రస్తుతం పశ్చిమ బెంగాల్, కలకత్తా 1882 జులై 1వ తేదీన జన్మించారు తండ్రి ప్రకాష్ చంద్ర రాయ్, తల్లి అఘోర్ కామినీ దేవి పాట్నాలో ప్రాథమిక విద్య, ఉన్నత విద్య పూర్తయిన అనంతరం 1909 లో ఇంగ్లాండ్‌కు వెళ్లి లండన్‌లో సెయింట్ సెయింట్ బార్త్ మెవ్ కాలేజీలో ఎం ఆర్ సి పి మరియు ఎఫ్ ఆర్ సి ఎస్ అదే మెడికల్ డిగ్రీలను ఏకకాలంలో పూర్తిచేసి 1911 లో భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత కోల్ కత్తా లోని మెడికల్ కాలేజీలో అధ్యాపకుడిగా పని చేశారు1911 లో కలకత్తాలో వైద్యవృత్తిని ప్రారంభించారు1922-28 మధ్య కాలంలో కలకత్తా మెడికల్ జర్నల్‌కు సంపాదకత్వం బాధ్యతలు నిర్వహించారు

**భగ్న ప్రేమికుడు.. వైద్యమే జీవితంగా మల్చుకుని**

వైద్య వృత్తిని నమ్ముకుని పేద ప్రజలకు సేవ చేస్తునే జాదవ్ పూర్ టీబి ఆస్పత్రి, కమల నెహ్రూ ఆసుపత్రి, విక్టోరియా ఇనిస్ట్యూట్, చిత్తరంజన్ దాస్ క్యాన్సర్ హాస్పిటల్, ఆర్ జి బార్ మెడికల్ కాలేజీని స్థాపించిన గొప్ప వ్యక్తి అలాగే మహిళల కోసం, పిల్లల కోసం ప్రత్యేకంగా 1926లో చిత్తరంజన్ సేవాదళ్ అనే వైద్యశాలను ఏర్పాటు చేశారు మహిళల కోసం నర్సింగ్ శిక్షణ కళాశాలలో కూడా ఏర్పాటు చేసి శిక్షణ ఇప్పించారు డాక్టర్ బి.సి.రాయ్ 1925 లో రాజకీయ రంగ ప్రవేశం చేసి పశ్చిమ బెంగాల్లోని బరాక్ పూర్ నియోజకవర్గం నుంచి శాసన సభ్యునిగా స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు తర్వాత 1928 లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ లో సభ్యుడయ్యారు బీసీ రాయ్ గాంధీ నాయకత్వంలో భారత స్వాతంత్ర్య ఉద్యమం జరుగుతున్న రోజుల్లో శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొన్నారు మహాత్మా గాంధీజీ పిలుపు మేరకు పశ్చిమ బెంగాల్ లో అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు కలకత్తా లోని కార్పొరేషన్‌కు 1931 నుండి 1933 వరకు ఆరవ మేయర్‌గా ఉన్నారని కలకత్తా నగరం పారిశుధ్యం లోపించి అనేక సమస్యలను ఎదుర్కొంటున్న తరుణంలో తీర్చిదిద్దారు కలకత్తా లోని పురాతన వైద్యుడు నీల్రాతన్ సర్కారు కూతురు కళ్యానీ ని ఇష్టపడ్డాడు కానీ వారి కుటుంబం తిరస్కరించడం వల్ల వివాహం చేసుకోలేదు కానీ కళ్యాణి జ్ఞాపకార్థం పశ్చిమబెంగాల్లోని ఒక పట్టణానికి కళ్యాణి అనే నామకరణం చేశాడు 1942 నుంచి 44 వరకు కలకత్తా విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్ గా ఎన్నికైనారు 1943 లో ఇండియన్ మెడికల్ కౌన్సిల్‌కు అధ్యక్షుడైనారు

**వైద్యుడు, మేయర్, ఎమ్ఎల్ఎ, ముఖ్యమంత్రి బీసీ రాయ్**

మహాత్మా గాంధీ సూచన మేరకు బెంగాల్‌లో ఉన్న పరిస్థితులను బట్టి 1948 నుండి 1962 వరకు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించి ప్రజల మన్ననలను పొందాడు. దేశ చరిత్రలో ఒక సాధారణ వైద్యుడు మేయర్‌గా, శాసనసభ్యు నిగా, ఒక ముఖ్యమంత్రిగా పనిచేసిన ఏకైక వ్యక్తి బీసీ రాయ్‌అని చెప్పవచ్చు అన్నారు వైద్య వృత్తికే కాకుండా ప్రజా సేవకు అంకితమైన తన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం తన జయంతిని జాతీయ వైద్యుల దినోత్సవం గా ప్రకటించింది తన జ్ఞాపక శక్తిని శాశ్వతం చేయడానికి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 1962లో నేషనల్ అవార్డు ఫండ్‌ను స్థాపించింది. మెడికల్ రంగంలో వివిధ శాఖలలో ప్రత్యేక అభివృద్ధి ప్రోత్సహించడంలో ప్రతిభను గుర్తించుటకు డాక్టర్ బి.సి.రాయ్ పేరుమీద 1976లో నేషనల్ అవార్డును స్థాపించారన్నారు

భారత ప్రభుత్వం 1961 ఫిబ్రవరి 4న భారత అత్యున్నత పౌరపురస్కారమైన భారతరత్న బిరుదుతో సత్కరించింది జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని వైద్యులు అందించే విలువైన సంరక్షణ గురించి తెలుసుకోవడానికి ఈ వేడుకలు దోహదపడతాయి దేశవ్యాప్తంగా ప్రభుత్వం, ప్రభుత్వేతర సంస్థలు ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాలు, వర్క్ షాపులు, రోగులకు పండ్లు ,మందుల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. వైద్య సేవలకు గుర్తుగా రోగులు కూడా వైద్యులకు పుష్పగుచ్ఛాలు ఇవ్వడం, గ్రీటింగ్ కార్డులు, బహుమతులు ఇచ్చి సత్కరిస్తారు.

**వైద్యులకు సమాజం సహకరించాలి**

డాక్టర్ బి.సి.రాయ్ మరణించేంత వరకు ప్రజాసేవలో ఉంటూ 1962 జూలై 1 న పరమపదించారు. తన పుట్టినరోజు, వర్ధంతిని ఒకే రోజున జరుపుకోవడం యాధృచ్ఛికం. కోవిద్ 19, కరోనా వైరస్ విజృంభిస్తున్న తరుణంలో మన కంటికి కనిపించని వైరస్‌తో పోరాటం చేసి ఎంతో మంది ప్రాణాలు కాపాడిన వైద్యులు సేవలు గొప్పవి. ప్రాచీనకాలం నకు ఇప్పటికే పోల్చినట్లయితే వైద్యరంగంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. రక రకాల వ్యాధులు వ్యాపిస్తున్నాయి. అయినా కూడా మార్పులు కనుగుణంగా వైద్యులు తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా రోగులకు సేవలందిస్తున్నారు.

కరోనా వైరస్‌తో జరుగుతున్న పోరాటంలో వైద్యులు తమ ఇంటికి కుటుంబాల కంటే ఆసుపత్రులకే ప్రాధాన్యమిచ్చారు. కొన్నిచోట్ల వైద్యులు, వైద్య సిబ్బంది కూడా వైరస్ బారిన పడి చనిపోయిన సందర్భాలు ఉన్నాయి. అయినా కూడా వారు నిరంతరం రోగులకు సేవలు చేస్తున్న సందర్భంలో కూడా అక్కడ అక్కడక్కడ రోగులకు సంబంధించిన బంధువులు హింసాత్మక సంఘటనలకు పాల్పడుతున్నారు. అందుకే ప్రభుత్వం ఒక చట్టాన్ని తీసుకొచ్చింది. వైద్యులు చేసే సేవలు అనన్యమైనవి, అమోఘమైనవి. వారికి ఈ సందర్భంగా సమాజమంతా సహకరిస్తూ వారిని అభినందించాల్సిన అవసరం ఉందని డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి అన్నారు ప్రపంచ వ్యాప్తంగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లకు, వైద్య సిబ్బందికి డాక్టర్స్ డే సందర్భంగా వారు వందనాలు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ బాలికల పాఠశాలలో దుస్తుల పంపిణీ కార్యక్రమం

## -మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి




హుజూర్ నగర్, జులై 1 (జనంసాక్షి): పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో స్థానిక వార్డు కౌన్సిలర్ గాయత్రి భాస్కర్ తో కలిసి మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి సోమవారం దుస్తుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినీలకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా సంవత్సరం ఆరంభంలోనే పాఠ్యపుస్తకాలు, దుస్తుల పంపిణీ అందజేస్తుందన్నారు. నాణ్యమైన విద్య అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఉత్తీర్ణత శాతం ఎక్కువగా తీసుకు వస్తున్నటువంటి గౌరవ అధ్యాపక బృందానికి శుభాకాంక్షలు తెలపారు. పాఠశాలకి అవసరమైన మౌలిక సదుపాయాలు, శానిటేషన్ నీ అందిస్తామని వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో 21 వార్డ్ కౌన్సిలర్ గాయత్రి భాస్కర్, ప్రధానోపాధ్యాయులు లతీఫ్, వ్యాయామ ఉపాధ్యాయులు జనార్దన్ రెడ్డి, అధ్యాపక బృందం జయప్రద తదితరులు పాల్గొన్నారు.



# అంతటి నరసింహ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మేల్యేలు వేముల,బత్తుల

చిట్యాల జులై 01(జనం సాక్షి):
చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి నర్సింహ గౌడ్ జన్మదినం సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నూతన డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, లు శాలువాతో సత్కరించి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గద్దర్ నర్సిరెడ్డి,చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్మి నర్సింహా, జడల చిన్న మల్లయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి,గోలి గణేష్ పల్లపు బుద్ధుడు,కోనేటి యాదగిరి వివిధ హోదలలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

చిట్యాల జులై 01(జనం సాక్షి):



చిట్యాల మున్సిపాలిటీలో 2వ వార్డ్ సుందరయ్య కాలనీ చెందిన పొన్నాల మంగమ్మ మనవడు ఆరోగ్య పరిస్థితి బాగోలేదు అని తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం 10వేల రూపాయల ఆర్థిక సహాయం పంపించడం జరిగింది.అట్టి రూ.లని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మాజీ ఎంపీటీసీ ఎద్దుల పూరి కృష్ణ, కౌన్సిలర్ కోనేటి కృష్ణ, ఏర్పుల పరమేష్ లు ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సాగర్ల గోవర్ధన్, బొబ్బలి రామ్ రెడ్డి, ఎల్ల మల్లేష్, కొసనం అశోక్, గుంటోజు శ్రీనివాస్ చారి, సిలువేరు శేఖర్, పీట్ల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుండె సంబంధిత పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

## -డాక్టర్ అలుక ప్రేమ్ కుమార్ గౌడ్

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
ఈసీజి, 2డి ఈకో పరీక్షల ద్వారా గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులను ముందుగా గుర్తించి జాగ్రత్త పడవచ్చని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్వీ హస్పిటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ అలుక ప్రేమ్ కుమార్ గౌడ్ అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్వి ఆసుపత్రిలో ఈసీజి, 2డి ఈకో, రక్త, బీపీ, షుగర్ ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి మాట్లాడారు. జ్వరం, ఇతర వ్యాధులు వస్తే చికిత్స తీసుకుంటే తగ్గుతాయని, గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులు వస్తే ప్రాణాలు కోల్పోయే ప్రమాదముందన్నారు.ప్రజలు చాలా వరకు ప్రాణం మీదకు వచ్చే వరకు ఇలాంటి వ్యాధులను గుర్తించలేరని అన్నారు.ఈ వ్యాధులను ముందుగా గుర్తించేందుకు ప్రజలకు అందుబాటు ధరలో ఈ పరీక్షలను నిర్వహించి ఒక వేళ గుండె, కిడ్నీ సంబంధిత జబ్బులు ఉంటే ముందుగా అప్రమత్తం చేస్తున్నామని అన్నారు.గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ప్రియాంక, డాక్టర్ శాంత్, డాక్టర్ రమేష్, సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి కార్యక్రమంకు అపూర్వ స్పందన

## ప్రజావాణి కార్యక్రమంలో 32 దరఖాస్తులు



చిట్యాల జులై 01(జనం సాక్షి):
చిట్యాల మండల పరిషత్ కార్యాలయం సోమవారం నాడు ఉదయం 10.30 ని. నుండి మధ్యాహ్నం 2.00 గం. వరకు ప్రజావాణి కార్యక్రమము నకిరేకల్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. అనంతరము మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అన్నీ శాఖల అధికారులు పాల్గొనడం జరిగినది. ఇట్టి కార్యక్రమం లో అన్నీ శాఖలకు సంబంధించి మొత్తం 32 దరఖాస్తులు వచ్చినవి.అందులో మండల దరఖాస్తులు 29 , పురపాలక సంఘం దరఖాస్తులు 3. ఇందులో రెవెన్యూ 25 , మిగిలిన 7 ప్రజాపాలన ,పెన్షన్ కి సంబంధించినవి. అన్నీ దరఖాస్తులు వెంటనే ఆన్లైన్లో నమోదు చేయడం జరిగినది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి కృష్ణ,ఎంపీడీవో ఎస్సీ జయలక్ష్మి,మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు,మున్సిపల్ మేనేజర్ సుజాహత్ ఫాతిమా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### పాత ఇనుము దొంగ అరెస్ట్

### రెండు మోటార్ సైకిళ్లు స్వాధీనం

నేరేడుచర్ల (జనంసాక్షి)
నేరేడుచర్లలోని హుజూర్నగర్ రోడ్ లో గల పాత ఇనుము షాపు నందు దొంగతనం చేసిన రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ కు చెందిన తాళ్లూరి కనకాచారిని సోమవారం అరెస్టు చేసి అతని నుండి రెండు మోటార్ సైకిళ్ళు,25 వేల రూపాయల విలువగల పాత ఇనుప సామానులు రికవరీ చేసినట్లు నేరేడుచర్ల ఎస్ఐ ఎ.రవీందర్ నాయక్ తెలిపారు.రిమాండ్ నిమిత్తం అతన్ని కోర్టులో హాజరు పరిచామని, ఇతనిపై రంగారెడ్డి జిల్లా సరూర్నగర్, మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదు అయినట్లు ఎస్సై చెప్పారు.

### కారు ఢీ ఒకరు మృతి

### మరొకరికి తీవ్రగాయాలు

**- చత్తీస్ ఘడ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా గుర్తింపు**



మునగాల, జులై 01(జనంసాక్షి): పొట్టకూటి కోసం పొరుగు రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రానికి వచ్చి ఓ ప్రైవేట్ బోర్ వెల్ కంపెనీలో పనిచేసుకుంటున్న ఓ వ్యక్తి మృత్యువాతకు గురయ్యాడు. వివరాల్లోకి వెళ్తే, చత్తీస్ ఘడ్ రాష్ట్రానికి చెందిన గజేంద్ర (26), లచిన్ లు బోర్ మిషన్ లో వర్కర్ గా పనిచేస్తున్నారు. సోమవారం ఉదయం తాడ్వాయి గ్రామ శివారులోని పెట్రోల్ బంక్ వద్ద రహదారిపై నడుచుకుంటూ వెళ్తుండగా విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్తున్న ఓ కారు ఢీకొట్టడంతో గజేంద్ర అక్కడిక్కడే మృతి చెందారు. కాగా లచిన్ కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో లచిన్ ను సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా ఆయన పరిస్థితి కూడా విషమించడంతో అక్కడ నుంచి లచిన్ ను హైదరాబాద్ తరలించారు. బోర్ వెల్ యజమాని సూడి భాస్కర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అంజిరెడ్డి తెలిపారు.



# రైతు బంధు పథకంపై అభిప్రాయ సేకరణ మహాజన సభ



పెన్ పహాడ్ జులై 01 (జనం సాక్షి) : మండల పరిధిలోని అనంతారం (నారాయణగూడెం),పెన్ పహాడ్ (చిదెళ్ళ) పిఏసిఎస్ చైర్ న్ల నాతల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాం రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ పరపతి సహకార సంఘం కార్యాలయాల వద్ద ప్రభుత్వం రైతులకు అమలు చేయనున్న రైతు బంధు (భరోసా) పథకంపై మహాజనసభ అభిప్రాయ సేకరణ ప్రత్యేక సమావేశాన్ని సోమవారం నిరహించారు ఈ సందర్భంగా డీసీవో పద్మ సమావేశానికి హాజరై మాట్లాడారు రైతులు ప్రభుత్వం అందించనున్న రైతు బంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు సమావేశానికి విచ్చేసిన రైతుల అభిప్రాయాన్ని సేకరించగా ఎక్కువ మంది రైతులు చిన్న సన్నకారు రైతులైన 5 నుండి 10ఎకరాల లోపు రైతులకు,కౌల్ రైతులకు రైతు బంధు అందించాలని కోరారు తాము పండించిన పంటలకు గిట్టు బాటు ధరతో పాటు బోనస్ రూ.1000 ఇవ్వాలని, సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందించి రైతులను ప్రోత్సహించాలని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రర్ క్రిష్ణ,ఏవో క్రిష్ణ సందీప్,వైస్ ఛైర్మన్ మామిడి శ్రీనివాస్,ఎంపిటిసి మామిడి రేవతి, మాజీ సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి,డైరెక్టర్ గుడెపురి రవి,మేకల శ్రీనివాస్,పుల్లారెడ్డి, సిఈవోలు అలకుంట్ల సైదులు, సొమ్లు నాయక్, ఎవోలు సంధ్య,మనోజ్,పుష్ప, రేణుక,రైతులు గజ్జెల ధర్మారెడ్డి, దేవేందర్, సుధాకర్,తదితరులు పాల్గొన్నారు...



### గుణమోని అంజయ్య ను

### పరామర్శించిన ఎమ్మెల్యే..

చింతపల్లి జులై 01(జనం సాక్షి)
చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుణమోని అంజయ్య గత రెండు రోజుల క్రితం ఘసిరాం తండా సమీపంలోని సాగర్ రోడ్డు దగ్గర రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై హైదరాబాద్ లోని సాయి సంజీవిని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని నేడు హైద్రాబాద్ లోని సాయి సంజీవిని ఆసుపత్రికి చేరుకోని బాధిత క్షేత్రగాత్రాని పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులను ఆదేశించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారి వెంట తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్,రామావత్ రవి తదితరులు పాల్గొన్నారు

# గురుకులాలలో బదిలీలు,ప్రమోషన్లకై చర్యలు తీసుకోవాలి.

## తక్షణమే జీవో విడుదల చేయాలి..



టిఈఏ రాష్ట్ర అధ్యక్షులు.శ్యామ్ కుమార్.
దమ్మపేట జులై 1 (జనం సాక్షి):రాష్ట్రవ్యాప్తంగాపాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో అన్ని పాఠశాలలో ఉపాధ్యాయులకు బదిలీలు,ప్రమోషన్లు విజయవంతంగా నేడు ముగిశాయని,అధికారికంగా బదిలీలు,ప్రమోషన్లకు సంబంధించి ఉత్తర్వులు వెలువడిన వారు నూతన పాఠశాలలో జాయిన్ అవుతున్నారని,అదే క్రమంలో ఎన్నో సంవత్సరాలుగా బదిలీలు, ప్రమోషన్ల కోసం ఎదురు చూస్తున్న గురుకుల ఉద్యోగుల బదిలీలు, ట్రాన్స్ఫర్లు సంబంధించి జీవో వెలువడలేదని,ఈ విషయం లో గురుకుల ఉద్యోగుల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు సూతకాని శ్యామ్ కుమార్ విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు.విద్యాసంవత్సరం మొదలైన గురుకుల టీచర్లు తమ పిల్లలను ఎక్కడ చదివించాలో తెలియని అయోమయ స్థితిలో ఉన్నారని,బదిలీలు అయితే ఉద్యోగులైన భార్యాభర్తలు తమకు దగ్గర పని చేయాలని ఆశతో ఎదురుచూస్తున్నారని ఈ క్రమంలో ప్రభుత్వం నుండి ఎటువంటి జీవో ఇంకా రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారని తెలియజేశారు.ఇటీవలే ప్రభుత్వ%శీ% గురుకులాల్లో 317జీవో అమలు చేశారనీ,దానికి అనుగుణంగా సీనియార్టీ లిస్టును కూడా తయారు చేయడం జరిగిందనీ ఇందుకు కృషి చేసిన గురుకుల సెక్రటరీ సీత మహలక్ష్మికి ప్రభుత్వం అధికారులకు కృతజ్ఞతలు చెప్పారు.ఇదే స్ఫూర్తి తో నేడో,రేపు జీవో ను విడుదల చేస్తే ఏళ్ల తరబడి గురుకులాలలో బదిలీలు ప్రమోషన్ల నిరీక్షణకు తెర పడుతుందని,బదిలీలు ప్రమోషన్ ముగియగానే గురుకులంలో కొత్తగా నియామకాలను చేపట్టవచ్చు అని, ఈ విధంగా కొత్తగా గురుకులంలో ఉద్యోగం పొందిన వారికి న్యాయం జరుగుతుందని,అదేవిధంగా 317 జీవో ద్వారా నష్టపోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా శ్యామ్ కుమార్ ఒక ప్రకటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్కకి విజ్ఞప్తి చేశారు.

### స్వర్గీయ శ్రీమతి బొల్లంపల్లి లక్ష్మికి

### నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

కూసుమంచి జులై 1 ( జనం సాక్షి ) : మండలంలోని గురువాయగూడెం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకుడు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి సోదరుడు బొల్లంపల్లి వెంకటరెడ్డి సతీమణి శ్రీమతి బొల్లంపల్లి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినది ఆమె దశదినకర్మ సోమవారం రోజున పాలేరు బీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగినది ఈ కార్యక్రమానికి కూసుమంచి మండల పరిషత్ అధ్యక్షుడు బానోత్ శ్రీనివాస్ నాయక్, కూసు మంచి మండల పరిషత్ సభ్యుడు మాదాసు ఉపేందర్, మండల కాంగ్రెస్ నాయకులు జొన్నలగడ్డ, రవి, పోటు లెనిన్, మంచు నాయక్ తదితరులు హాజరై లక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



## వైద్యులారా వందనం...

### త్రివేణి పాఠశాలలో నేషనల్ డాక్టర్స్ డే వేడుకలు

ఖమ్మం, (జనం సాక్షి): నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్. బిదన్ చంద్ర రాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీనివాసం దంత వైద్యశాల డాక్టర్ ఎం ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు. చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం డాక్టర్ ఎం ప్రదీప్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. చిన్న వయసు నుంచే శారీరక ఆరోగ్యం పట్ల విద్యార్థిని విద్యార్థులు సరైన అవగాహన కలిగి ఉండాలని, నోరు, దంతాలు అనేవి మనిషి యొక్క ఆరోగ్యంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయని అన్నారు. కాబట్టి విద్యార్థిని విద్యార్థులు దంత సంరక్షణ కోసం సరైన పద్ధతిలో చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే హానికరమైన బ్యాక్టీరియా వైరస్ లాంటి సూక్ష్మ క్రిములు నోటి ద్వారానే మానవ శరీరంలోనికి ప్రవేశిస్తాయని దాన్ని అదుపు చేయడం కోసం తరచూ నోటిని శుభ్రం చేసుకోవాలని బ్యాక్టీరియా కారణంగా దంతాల సమస్యలు ఏర్పడతాయని చిగుళ్ల వాపు చిగుళ్ళ నుంచి రక్తం కారటం మొదలైన సమస్యలు తీరాలంటే ఎల్లప్పుడూ మన యొక్క దంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మానవ జీవితం అనేకమైన అనారోగ్య సమస్యల వలయంలో చిక్కుకుని సతమతమవుతున్నప్పుడు ఆ శారీరక రుగ్మతలను తగ్గించి మన ఆరోగ్యాన్ని కాపాడే వైద్యులకు మనమందరం ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని, మన ఆరోగ్యాన్ని కాపాడే వైద్యులే మన పాలిట దైవాలుగా వారిని గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, శ్రీదేవి, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొండూరు కనకదుర్గ సంఘ బంధం పై వచ్చిన కథనాలు అవాస్తవం

**గ్రామ సంఘ బంధం తీర్మానంతోనే 150000**

**తీర్మానంలో సంతకం పెట్టిన సభ్యురాలు కావాలని రాద్ధాంతం చేస్తుంది**

**ప్రభుత్వ జీవో ప్రకారమే లక్షకు 300 సేవ రుసుము**

**రెండు లక్షల అరవై వేలు లోను లబ్ధిదారుడు దుబ్బా అలివేలు**

**కొత్తబైల వచ్చిన తర్వాతనే గ్రామ సంఘం అధ్యక్షుల ఎన్నికలు**

**ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన అవినీతిని ప్రశ్నించినందుకే కక్షగట్టిన ఒక అధికారి**

**ఐకెపి అధ్యక్షురాలను మానసికంగా వేధిస్తున్న అధికారి**





మర్రిగూడ, జులై 1, జనం సాక్షి:
కొండూరు కనకదుర్గ సంఘ బంధం అధ్యక్షురాలు గీత పై వచ్చిన ఆరోపణలు అన్ని అవాస్తమని అధికారులు వివరణ ఇచ్చారు, మర్రిగూడ మండల సమైక్యఅధ్యక్షురాలు గీత పై వచ్చిన ఆరోపణలు అన్ని అవాస్తమని తేలిపోయాయి, కక్ష కట్టి ఒక అధికారి కావాలని తనపై గ్రామంలో ఉన్నటువంటి కొంతమందితోని ఈ ఆరోపణలు చేపిస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన అవినీతిని ప్రశ్నించినందుకు తనపై కక్ష కట్టారని అని తెలిపారు. 2022లో మర్రిగూడ మండల సంఘమిత్ర లో 1,50,000 రుణం గ్రామ సంఘ బంధం తీర్మానంతో తీసుకున్నారని, 20 నెలల కాల పరిమితితో చెల్లిస్తామనిఅన్నారు, ప్రభుత్వ జీవో ప్రకారమే లక్షకు 300 రూపాయలు గ్రామ సంఘ బంధం తీసుకునే వెసులుబాటు ఉందని అదేవిధంగా శ్రీ సాయి సంఘం తీసుకున్నామని సంఘం సభ్యులు ఒప్పుకోకపోతే తిరిగి చెల్లించామని తెలిపారు, అదేవిధంగా పీఎంఎఫ్ఎంఈ పథకం కింద దుబ్బ అలివేలుకు రెండు లక్షల అరవై వేల రుణం మంజూరు అయిందని, ఇది మొత్తం ఆన్లైన్ ప్రక్రియ ద్వారా హెచ్ పి ఎఫ్ సి బ్యాంకు ద్వారా రుణం పొందినట్లు తెలిపారు. కొండూరు గ్రామ సిసి శ్రీశైలం మరియు వి బి కే ఈదులకంటి కరుణ వివరణ అడగగా గ్రామ సంఘ బంధం తీర్మానంతోనే 2022-23 సంవత్సరంలో మర్రిగూడ సంఘమిత్ర నుండి సి ఐ ఫ్ అమౌంట్ 150000 రూపాయలు సంఘం బంధానికి వచ్చినవి. ఇట్టి డబ్బులు సంఘ బంధం మీటింగులో వెన్నెల సంఘంలోని గీతకు 1 లక్ష రూ.లు మరియు ధనలక్ష్మి సంఘంలోని అలివేలుకు 50 వేల రూపాయలు సంఘం బంధం మీటింగ్ లో తీర్మానించి ఇవ్వడం జరిగింది. ఇట్టి డబ్బులు ప్రతి నెల వాయిదాల ప్రకారం రుణం చెల్లిస్తున్నారు. అలాగే చిన్న సంఘాలు తీసుకున్న లోనుకు గ్రామ సంఘ బంధానికి 0.3% సేవా రుసుము చెల్లించాలి కావున శ్రీ సాయి సంఘం 10 లక్షల రూపాయలు సీసీఎల్ లోన్ తీసుకోవడం జరిగింది. ఇట్టి లోన్ కు సేవ రుసుము 0.3% లెక్కన 3000 రూపాయలు సంఘ బంధానికి చెల్లించడం జరిగింది. వీళు సంఘ బంధానికి 0.3% కట్టామూ అంటే తిరిగి వాళ్ళ పొదుపు అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది అని చెప్పడం జరిగింది. పిఎం ఎఫ్ఎం ఈ నుండి 2,60,000 రుణం దుబ్బా అలివేలు మంజూరు అయిందని తెలిపారు, ఎలాంటి అక్రమాలు జరగలేదని తెలియపరిచారు.



## రైతుబంధు పథకంపై అభిప్రాయ సేకరణ

మునగాల, జులై 01(జనంసాక్షి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతుబంధు పథకంపై రైతు యొక్క అభిప్రాయాలు సూచనలు రాతపూర్వకంగా తీసుకునే నిమిత్తమై మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మునగాల కార్యాలయం లో పిఎసిఎస్ చైర్మన్ కంది బండ సత్యనారాయణ అధ్యక్షతన ప్రత్యేక మహాజన సభ సమావేశం సోమ వారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతుబంధు పథకంపై ఉన్న అబి ప్రాయాలను సూచనలను రైతుల వద్ద నుండి రాతపూర్వకం గా తీసుకొని తీర్మానం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా వస్తున్న రైతుల సలహాలు సూచనలను ఆధారంగా చేసుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధు పథకంపై ఉన్నత సమీక్ష నిర్వహించి రైతులకు మేలు చేసేందుకు త్వరలో తగిన నిర్ణయాలు తీసుకోనున్నట్లు మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార ఆడిట్ అధికారి, డిప్యూటీ రిజిస్టార్ పద్మ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బాణోతు క్రిష్ణ, మండల వ్యవసాయ శాఖ అధికారి బి.అనిల్ కుమార్, వ్యవసాయ శాఖ క్లస్టర్ ఏ.ఈ.ఓ ముస్తఫా, సంఘ డైరెక్టర్ లు వీరభద్ర రావు, భూక్యా చంద్రు, గ్రామాల రైతులు గోపిరెడ్డి కోటిరెడ్డి, కాసర్ల రంగారావు, ఉప్పుల యుగేందర్ రెడ్డి, కాసాని వీరయ్య, రణబోతు వీరారెడ్డి, బొంతు వేంకటేశ్వర రావు, గోపిరెడ్డి నాగిరెడ్డి, బొళ్ళ రామిరెడ్డి, సిబ్బంది కార్యదర్శి రాజుల బసవయ్య తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయం

మునగాల, జూలై 01(జనంసాక్షి):
మునగాల మండలం కేంద్రంలోని గణపవరం రోడ్డులో గల శ్రీనివాస్ రెడ్డి కాంప్లెక్స్ లో శ్రీ సాయి ఐకేర్ కంటి హాస్పిటల్, డాక్టర్ తండు స్వాతి హాస్పిటల్ ని సోమవారం మునగాల ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి హాస్పిటల్స్ ను ప్రజల దగ్గరకు చేర్చడం అభినందనీయం అన్నారు. పట్టణాలకు వెళ్లి వేల రూపాయల ఖర్చులు పెట్టి వైద్యం చేయించుకుంటున్న తరుణంలో గ్రామీణ పేదలను దృష్టిలో ఉంచుకొని కంటి హాస్పిటల్ ఏర్పాటు చేయటం సంతోషకరమన్నారు. గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె. జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు కె. కోటేశ్వరరావు, సిహెచ్ ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు వి. జానకి రెడ్డి, ఎలక నరేందర్ రెడ్డి, కె శ్రీనివాస్, కొమ్ము ఈదారావు, రషీద్, మెడికల్ రాంబాబు, ఇరుగు ఎల్లయ్య, సామాజిక కార్యకర్త గంధం సైదులు, పిడమర్తి గాంధీ, రాము తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

### ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేసిన అంగన్వాడీలు

చిట్యాల జూలై 01(జనం సాక్షి):
చిట్యాల మున్సిపాలిటికి చెందిన అంగన్ వాడి టీచర్లు చిట్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు జీతాలు పెంచాలని, ప్రైవేట్ స్కూల్స్ కి ఇచ్చిన ప్రీ ప్రైమరీ అనుమతులను రద్దు చేయాలని పెండింగ్లో ఉన్న గ్యాస్ బిల్లులు చెల్లించాలని కోరారు. అలాగే ఆయాలకు, టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది.ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దాడి అరుణ, అపర్ణ, బుజ్జమ్మ, జ్యోతి, శోభారాణి, కృష్ణవేణి, ధనమ్మ, లలిత, నాగరాణి, జ్యోతి, జానకమ్మ, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణం కుదింపుకే.. మొగ్గు

**- డ్రైనేజీ బాధితులు, గ్రామ పెద్దల సమావేశంలో తీర్మానం**

**- భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తని డ్రైనేజీ నిర్మాణం జరగాలంటున్నా గ్రామస్తులు**

చంద్రుగొండ జులై 1( జనంసాక్షి):
చంద్రుగొండ నుండి జూలూరుపాడు రోడ్డుకు డ్రైనేజీ నిర్మించేందుకు ఆర్ అండ్ బి అధికారులు ఇటీవలే రోడ్డు మధ్య నుంచి 50 అడుగులకు మార్కింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే... ఈ నేపథ్యంలో రోడ్డుకు ఇరువైపులా ఉండే నివాసాలు భారీగా కోల్పోవాల్సి వస్తుంది. అదే జరిగితే అనేకమంది నిలువ నీడ లేకుండా వీధిన పడే అవకాశాలు లేకపోలేదు. ఈ క్రమంలో సోమవారం గ్రామంలోని కొంతమంది డ్రైనేజీ బాధితులు, గ్రామ పెద్దలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకుల సమక్షంలో దామరచర్లలోని ఓ ఫంక్షన్ హాల్ లో సమావేశమైనట్లు సమాచారం. పరస్పరం చర్చించుకొని రోడ్డు మధ్యలో నుంచి 22 అడుగులకు డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని తీర్మానించినట్టు తెలుస్తుంది. ఈ మేరకు సంతకాల సేకరణ జరిపి నియోజకవర్గ ఎమ్మెల్యే కు అందజేసే యోచనలో ఉన్నట్టు వినికిడి, ఈ విషయంపై కొంతమంది గ్రామస్తులు అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తుంది. డ్రైనేజీ అవసరాల దృశ్య భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రోడ్డు మధ్య నుంచి కనీసం 30 అడుగులైనా ఉంటే మున్ముందు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నివాసాలు కోల్పోకుండా గ్రామస్తులందరికీ అనుకూలమైన డ్రైనేజీ నిర్మాణం జరిగితే బాగుంటుందని చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతం డ్రైనేజీ గందరగోళంలో అధికారుల నిర్ణయం ఎలా ఉంటుందో.. వేచి చూడాల్సిందే..?



## విప్లవోద్యమానికి అంకితమై పనిచేసిన కామ్రేడ్ ఎల్.విశ్వనాధం కు విప్లవ జోహార్లు




టేకులపల్లి, జూలై 1 (జనం సాక్షి):
విప్లవోద్యమానికి అంకితమై కామ్రేడ్ విశ్వనాథం పనిచేశాడని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి భూక్య హర్ష్య అన్నారు. టేకులపల్లి కేంద్రంలో ఆయన . మాట్లాడుతూ కామ్రేడ్ ఎల్ విశ్వనాథం సుమారు నాలుగు దశాబ్దాలకు పైగా విప్లవోద్యమంలో క్రియాశీలకమైన పాత్ర పోషించారని, రొంపేడ్, ఇల్లందు, 21ఏరియాలో సిపిఐ గుండాయి జానికి, అరాచకానికి వ్యతిరేకంగా గుండె ధైర్యంతో పార్టీ తరపున నిల బడ్డాడని, ఒక నిరుపేద దళిత సామాజిక నేపథ్యం నుండి వచ్చి, తన చివరి శ్వాస వరకు పార్టీ రాజకీయాలకు, సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశాడని, విప్లవ కార్యకర్తగా, నాయకుడిగానే కాకుండా ఒక ప్రజా ప్రతినిధిగా, రొంపేడు ఉప సర్పంచ్ గా నీతిగా, నిస్వార్ధంగా, చిత్తశుద్ధితో ప్రజల కోసం పని చేసిన త్యాగశీలి కామ్రేడ్ ఎల్ విశ్వనాధం అని అన్నారు. నాడు ప్రతిఘటన ఉద్యమ నాయకులైన భాస్కరన్న, ఎల్లన్న శిష్యుడుగా కొనసాగాడని, నిత్యనిర్బంధంలో కూడా పార్టీలో గుండె ధైర్యంతో పని చేశాడని, పార్టీ అవసరాల కోసం ఇల్లందు, కొత్తగూడెం వెళ్ళి పార్టీ కోసం పని చేశాడని వారు కొనియాడారు. తను అనారోగ్యంతో ఉన్న ఏనాడు తన కర్తవ్యాన్ని విస్మరించలేదని, తన చివరి శ్వాస వరకు విప్లవోద్యమానికి అంకితమై చేశాడని, ఆయన మరణం విప్లవోద్యమానికి, కార్మిక వర్గానికి తీరని లోటు అని ఆయన అన్నారు. అతని మరణానికి సంతాపాన్ని,వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. సంతాపాన్ని తెలియజేసిన వారిలో పి ఓ డబ్ల్యు జిల్లా గౌరవ అధ్యక్షురాలు నోముల కళావతి, న్యూడేమెక్రసి టేకులపల్లి మండల నాయకులు నోముల భానుచందర్, భూక్య నర్సింగ్, బోడ మంచా తోటకూరి సతీష్, ధారావత్ భీక్య, కీర్య తదితరులు సంతాపం తెలిపారు.



## తక్షణమే ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, మెగా డీఎస్సీ ద్వారా 24 వేల పోస్టుల నియామకం చేపట్టాలని, డీఎస్సీని డిసెంబర్ లో నిర్వహించాలని కోరుతూ సోమవారం జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సమీపంలో నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎస్సీకి డిసెంబర్ వరకు సమయం పొడిగించాలని, గ్రూప్ 3 ద్వారా 3వేలు, గ్రూప్ 2 ద్వారా 2 వేల పోస్టులను భర్తీ చేయాలని కోరారు. 46 జివోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల మద్దతుతో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు. నిరుద్యోగ వ్యతిరేక విధానాలతో పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ గాంధీ ఆసుపత్రి వద్ద నిరాహార దీక్ష చేస్తున్న మోతీలాల్ కు నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఎన్నికల హామీలో ప్రకటించిన మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న, జేఏసీ నాయకులు పి.శ్రీనివాస్, వి.శ్రవణ్, పి.నరేష్, సిహెచ్.విఠల్,సత్య, భవాని, జ్యోత్స్న, నజియా తదితరులు పాల్గొన్నారు.

## వైద్యో నారాయణ హరి.. వైద్యులు దేవుళ్ళతో సమానం -ఎంపీపీ గూడెపు శ్రీనివాస్

హుజూర్ నగర్, జూలై 1 (జనంసాక్షి): వైద్యో నారాయణ హరి.. వైద్యులు దేవుళ్ళతో సమానమని హుజూర్ నగర్ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ పుష్పలతను, బస్తీ దవాఖాన వైద్యులు డాక్టర్ కళ్యాణి, డాక్టర్ వాణి లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వంటి భయంకరమైనటువంటి పరిస్థితులలో దేవుని గుడి సైతం తాళాలు వేసినా, ఈ వైద్యులు దేవుళ్ళుగా మారి సేవలందించారని ఎంతటి భయంకరమైన వ్యాధుల్లో నుంచైనా బయటికి తీసి ప్రజల ప్రాణాలు కాపాడే డాక్టర్లే దేవుళ్ళు అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, సూపర్వైజర్ పద్మ, ఆరోగ్య సిబ్బంది ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, ఎల్ టి రమేష్, జ్యోతి, వాణి, సంతోషి, ప్రశాంతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## రోడ్డు పనులు వెంటనే చేపట్టాలి: యాకుబ్



గరిడేపల్లి, జులై 1 (జనం సాక్షి):
అబిరెడ్డిగూడెం టు గరిడేపల్లి మెయిన్ రోడ వరకు రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి యస్ కె యాకుబ్ కోరారు. సోమవారం మండల పరిధిలోని అబ్బి రెడ్డి గూడెం ప్రధాన రహదారిని ఆయన పరిశీలించారు. గ్రత ప్రభుత్వ హయాంలో అనేక సార్లు ఎమ్మెల్యే , కలెక్టర్ అధికారులకి దృష్టికి తీసుకుపోయిన హామీ ఇచ్చారు తప్ప అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేసారు. సుభాష్ నగర్ వెళ్లే ఈ రోడ్డు సర్వారం లింగగిరి నుండి హుజూర్నగర్ కి లింగగిరి అమరవరం నుండి మఠంపల్లికి కూడా గతంలో హైదరాబాద్ కి ఆర్టీసీ బస్సు నడిచేదని రెండు సంవత్సరాలుగా ఆర్టీసీ కూడా ఆగిపోయిందని అన్నారు. పది రోజులు అవుతున్నప్పటికీ ప్రైవేట్ స్కూళ్ల వాళ్ళు రోడ్డు బాగు లేదనే సాకుతో కొన్ని బస్సులు రావటం లేదని వచ్చే బస్సు లేవు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. ఏదైన అత్యవసర పరిస్థితులలో హాస్పిటల్ పోవాల్సి వచ్చే కారు వాళ్ళు మీ రోడ్డు బాగోలేదని చెప్పి వచ్చే పరిస్థితి లేదని ఈ మండలంలో దరిదాపు 80 శాతం రోడ్లు మంజూరు చేశారు. ఈ ఒక్క రోడ్డు మాత్రమే ఇలా ఉండటం మూలాన సర్వారం లక్ష్మీపురం సుభాష్ నగర్ అభి రెడ్డి గూడెం ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే మంత్రి స్పందించి ఈ రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఈ వాగు పై ఉన్న కల్వర్టుని బ్రిడ్జిగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిలకర పెంటయ్య, దావల్జీ, సోమయ్య, గుర్రం నర్సిరెడ్డి ,సంద్ర బాలయ్య, కోటయ్య, అష్ను పురుషీద్ ,పందిరి రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డి.ఆర్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభించిన ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి



కొండమల్లేపల్లి జూలై 1 జనం సాక్షి :
కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో గల డి ఆర్ ఫ్యామిలీ రెస్టారెంట్ అండ్ హొటల్ ను సోమవారం కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ రెస్టారెంట్ లో మెరుగైన సేవలు అందించినప్పుడే అందరి మన్ననలు పొందవచ్చునని రెస్టారెంట్ కు వచ్చే వినియోగదారులను ఆకట్టుకునే విధంగా నాణ్యమైన ఆహారాన్ని అందించాలని వినియోగదారులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిర్దేశించిన సరళమైన ధరలకే రెస్టారెంట్ లో మంచి రుచికరమైన భోజనం బిర్యానీ అందించాలని నిర్వాహకులకు సూచించారు అనంతరం డిఆర్ రెస్టారెంట్ నిర్వాహకులు దూదిమెట్ల యాదగిరి, రాజవోని సురేష్ కృష్ణ, రాజవోని యాదగిరి లు రెస్టారెంట్ నూతన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి లతోపాటు అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ సర్పంచులు కుంభం శ్రీనివాస్ గౌడ్, మాడుగుల యాదగిరి, ఎంపిటిసి రాజు నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంగ్యా నాయక్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏరుకొండ రాము, మాజీ ఎంపిటిసి శంకర్ నాయక్, జితేందర్ యాదవ్,యేకుల సురేష్, వస్కుల బక్కులు, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ కంటి ఆసుపత్రిలో రోగులకు మరింత మెరుగైన సేవలు

### నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ దోసపాటి గోపాల్



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో రోగులకు మరిన్ని మెరుగైన సేవలు అందిస్తామని లయన్ కంటి ఆసుపత్రి చైర్మన్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని లయన్స్ కంటి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వన మహోత్సవంలో మొక్కలు నాటారు. అనంతరం లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించి మాట్లాడారు. 24 గంటల పాటు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నూతన కార్యవర్గం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కంటి ఆసుపత్రి సెక్రటరి ఉప్పల రాజేంద్రప్రసాద్, కోశాధికారి చిలుముల శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యక్షులు నూకల వెంకటరెడ్డి, గుడిపూడి వెంకటేశ్వర రావు, జాయింట్ సెక్రటరీ ఈగా దయాకరుప్తా, అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ పటేల్ నర్సింహ్మారెడ్డి, పీఆర్ఓ రాచర్ల కమలాకర్, ఇసి సభ్యులు తోట శ్యాంప్రసాద్, పెండెం చంద్రశేఖర్, పోలెబోయిన నర్సయ్యయాదవ్, లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కొండపల్లి లక్ష్మారెడ్డి, వెంపటి శబరీనాథ్, కోశాధికారి మీలా వంశీ, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ గంగమ్మ తల్లి వార్షిక జాతర కార్యక్రమం

గరిడేపల్లి, జూలై 1 (జనం సాక్షి):
గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామం నందు శ్రీ గంగమ్మ తల్లి వార్షిక జాతర అత్యంత వైభవోపేతంగా కనులవిందుగా దేవాలయం కమిటీ గ్రామ యాదవ కులస్తుల సమక్షంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం రెండు రోజుల కార్యక్రమంగా నిర్వహించే ఆనవాయితీ మొదటి రోజు సుప్రభాత సేవ మామిడి తోరణాలు గ్రామంలోని యాదవ కులస్తుల మహిళలచే అమ్మవారికి గంపలెత్తే కార్యక్రమం నిర్వహించడం జరిగినది. సోమవారం రోజు ఉదయం సుప్రభాత సేవ అమ్మవారికి శ్రీ సూక్త విధానంగా అమ్మవారికి అభిషేకము ,పంచామృత అభిషేకము, అర్చన, విశేష పుష్పాలంకరణ, నీరాజనం, మంత్రపుష్పము, తదుపరి పెద్దగొల్ల సారగొల్ల బోనం చెల్లింపు యాదవ కుల మహిళలచే గ్రామం నందలి మహిళలు బోనాలు చెల్లించారు. ఇట్టి కార్యక్రమంలో దేవాలయం కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారిని ఆరాధించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ, యాదవ కులస్తులు సమక్షంలో గ్రామ పురోహితులు రాయప్రోలు భద్రయ్య శర్మ ,శ్రీరామయ్య శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## నీళ్ళు దొరకక ఇబ్బంది పడుచున్న మండలంలోని అనేక గ్రామాల ప్రజలు

### చోద్యం చూస్తున్న అధికారులు

### సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు



గరిడేపల్లి, జూలై 1 (జనం సాక్షి): వానాకాలం సీజన్ ప్రారంభం అయిన కూడ నేటికి మండలంలోని అనేక గ్రామాల్లో కనీసం కుటుంబ అవసరాలకు వాడుకొవటానికి నీళ్లు దొరకక ప్రజలు ఇబ్బంది పడుచునారని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గరిడేపల్లి మండల కేంద్రంలోని సిపిఐ ఆఫీస్ లో సోమవారం మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి డెభై ఏడు సంవత్సరాలు అయిన గ్రామ గ్రామాల్లో సామాన్య ప్రజలు నేటికి నీళ్లకు ఇబ్బంది పడటం చూస్తుంటే పాలకులు సిగ్గుతో తల వంచుకొవాలని పాలకుల పని తీరుకు ఇది నిదర్శనం అని ఆయన అన్నారు. యేట కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేస్తున్న వేల కోట్ల రూపాయలలో సగం నిధులు ఖర్చు చేసిన నీటి కొరత వుండేది కాదన్నారు. ఇప్పటికైన అధికారులు మండలం లోని అన్ని గ్రామాలలో ప్రజలు నీళ్ళ కొరకు ఇబ్బంది పడకుండా యుద్ధ ప్రాధిపధికన చర్యలు తీసుకొవాలని ఆయన అధికారులను కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి పాల్గొన్నారు.